
Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 339 | హైదరాబాద్ | శనివారం | 24 -08 - 2024 | పేజీలు: 8 | రూ.3/-






## టీ ఫైబర్‌కు వడ్డీలేని రుణం ఇవ్వండి

**రూ.1779 కోట్ల మేర వడ్డీ లేని రుణం**

**కేంద్రమంత్రి సింధియాను కోరిన సిఎం రేవంత్**

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,ఆగస్టు 23 :** టీ ఫైబఫైర్ ప్రాజెక్టును భారత్ నెట్ ఫేజ్ 3గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన డీపీఆర్‌ను ఆమోదించాలని కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కేంద్ర టెలికం, కమ్యునికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో భేటీ అయ్యారు. ఆప్టికల్ ఫైబర్ ద్వారా రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలు, మండలాలు, జిల్లాలకు నెట్‌వర్క్ కల్పించడమే టీ ఫైబర్ లక్ష్యమని కేంద్ర మంత్రికి వివరించారు. 65,000 ప్రభుత్వ సంస్థలకు జీ2జీ, జీ2సీ సేవలు అందించడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 63 లక్షల గృహాలకు, పట్టణ ప్రాంతాల్లో 30 లక్షల గృహా లకు నెలకు కేవలం రూ.300కే ఇంటర్నెట్, కేబుల్ టీవీ, ఈ-ఎడ్యుకేషన్ సేవలు అందించడం టీ ఫైబర్ లక్ష్యమని చెప్పారు. టీ ఫైబర్ అమలుకుగానూ జాతీయ ఆప్టికల్ ÷బైర్ నెట్ వర్క్ (ఎన్ఎఫ్ఓఎన్) మొదటి దశ మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి త్వరగా అందించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఎఫ్ఓఎన్ మొదటి దశ నుంచి భారత్ నెట్ మూడో దశకు మార్చ డానికి తెలంగాణ గవర్నమెంట్ పంపించిన డీపీఆర్‌ను ఆమోదించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న భారత్ నెట్ ఉద్యమి ప్రోత్సాహక పథకాన్ని టీ ఫైబర్ కు వర్తింపజేయాలన్నారు. అదే విధంగా.. టీ ఫైబర్ ఇంప్లిమెంట్‌కు రూ.1779 కోట్ల మేర వడ్డీ లేని దీర్ఘకాలిక రుణాన్ని ఇవ్వాలని ఈ సందర్భంగా జ్యోతి రాదిత్యా సింధియాకు సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు.



## ఉక్రెయిన్ చేరుకున్న ప్రధాని మోడీ

**జెలెన్‌స్కీతో భేటీ..స్మారక ప్రాంతం సందర్శన**

**తెలంగాణ వీణ/కీవ్,ఆగస్టు 23 :** భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. భేటీలో ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లోని అమరుల స్మారక ప్రాంతానికి చేరుకున్న మోదీకి జెలెన్‌స్కీ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మోదీని అలిగనం చేసుకొని అక్కడి నుంచి రష్య దాడిలో మరణించిన చిన్నారుల స్మారక ప్రాంతానికి తీసుకెళ్లారు. వెళ్లే సమయంలో జెలెన్‌స్కీ భుజంపై చేతులు వేసిన మోదీ ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. అక్కడ మరణించిన చిన్నారులకు మోదీ నివాళులర్పించారు.ఆ తర్వాత రష్యా దాడితో దెబ్బతిన్న ఉక్రెయిన్‌లో ఎలాంటి పరిణామలు చోటు చేసుకున్నాయి. ఎంత మేరకు చిన్నాభిన్నామైందో వివరాలు 2లో

## ప్రజాపాలనలో పూర్తిగా పడకేసిన ప్రజారోగ్యం..

**విష జ్వరాలతో జనం పరేషాన్ : కేటీఆర్**



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 23 :** ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ సర్కారు హయాంలో ప్రజారోగ్యం పూర్తిగా పడకేసిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి సహా రాష్ట్ర యంత్రాంగమంతా ప్రజారోగ్య వ్యవస్థను గాలికొదిలే యడంతో జనం విషజ్వరాలతో మంచం పట్టే దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటిఆర్ బహిరంగ లేఖ రాశారు. గత ఎనిమిది నెలలుగా పారిశ్యుద్ధ నిర్వహణ పూర్తిగా దిగజారిపోయిందని, ఫలితంగా తీవ్రమైన దోమల బెడద కారణంగా డెంగీ, మలేరియాతోపాటు చికెన్ గున్యా లాంటి జ్వరాలతో ప్రజలు అవస్థలు పడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా పల్లె, పట్టణం అనే తేడా లేకుండా అన్ని చోట్లా రోగుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోవడం ఆందోళన కలిగించే పరిణామమని కేటీఆర్ పేర్కొన్నారు. వర్షాకాలానికి ముందే ప్రజారోగ్యంపై దృష్టి పెట్టాల్సిన కాంగ్రెస్ ఈ అంశాన్ని పూర్తిగా విస్మరించిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీజన్‌కు ముందే విష జర్వాలు ప్రబలకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్న కనీస అవగాహన కూడా ఈ ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. ఫలితంగానే ఇప్పుడు ప్రజలంతా ఇలా విష జ్వరాల బారిన పడే దుస్థితి వివరాలు 2లో

## కాశ్మీర్ ఎన్నికల్లో పొత్తు పొడుపు

**కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్‌ల సీట్ల షేరింగ్**




## ప్రజలు ఇస్తేనే ఏ పదవైనా వస్తుంది

● జగన్ ప్రతిపక్ష హోదా డిమాండ్‌పై బాబు సెటైర్లు



**తెలంగాణ వీణ/అంబేద్కర్ కోనసీమ,ఆగస్టు 23 :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష హోదాపై ముఖ్యమంత్రి చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ నేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అడుగుతున్న ప్రతిపక్ష హోదాపై తొలిసారి చంద్రబాబు స్పందించారు. ప్రతిపక్ష హోదా ఇవ్వాలన్న జగన్ వాదనకు కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా జగన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజలు జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని, కానీ ప్రతిపక్ష హోదా కావాలని అడుగుతున్నారని ఆరోపించారు. ప్రజలు ఇస్తే హోదా.. గెలిపిస్తే పదవి వస్తాయని అన్నారు. నేరాలు, బెదిరింపులతో హోదా, పదవులు రావని చంద్రబాబు అన్నారు. అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నందున వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని వైఎస్ జగన్ అసెంబ్లీ స్పీకర్‌కు వినతి పత్రాలు సమర్పించారు. ఆ హోదా ఇవ్వకపోతే కోర్టుకు వెళ్తామని జగన్ పేర్కొన్నారు. అసెంబ్లీలో కనీసం 23 సభ్యులుండే పార్టీకే ప్రతిపక్ష హోదా వస్తుందని కూటమి మంత్రులు అసెంబ్లీ సమావేశంలోనే తేల్చి చెప్పారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు సైతం స్పందించి 11 సభ్యులు గల వైసీపీకి ప్రతిపక్ష హోదా ఎలా సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. మొన్నటి ఎన్నికల్లో ఏపీ అసెంబ్లీలో మొత్తం 175 సీట్లకు గాను టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కూటమిగా ఏర్పడి 164 సీట్లను కైవసం చేసుకోగా వైసీపీ కేవలం 11 సీట్లను మాత్రమే గెలుచుకున్న విషయం తెలిసిందే. 2019 -24లో వైసీపీకి 151 స్థానాల్లో విజయం సాధించి ఐదేండ్ల పాటు అధికారంలో కొనసాగింది.

## నేపాల్లో బస్సు ప్రమాదం..

● 27కి చేరిన మృతుల సంఖ్య..



**తెలంగాణ వీణ/హైదరాబాద్:ఆగస్టు 23 :** నేపాల్లోని మర్స్యంగ్డి నదిలో బస్సు పడిపోయిన ఘటనలో మృతుల సంఖ్య 27కి చేరింది. ప్రమాద సమయంలో బస్సులో ఇద్దరు సిబ్బందితో సహా మొత్తం 43 మంది ఉన్నట్లు స్థానిక అధికారులు ధ్రువీకరించారు.కాగా ఉత్తరప్రదేశ్ రిజిస్ట్రేషన్తో ఉన్న ఈ బస్సు 8 రోజులు నేపాల్లో ఉండేందుకు అనుమతి తీసుకున్నట్లు పోలీసులుచెప్పారు.ప్రయాణికులంతామహారాష్ట్రకు చెందినవారేనని తెలుస్తోంది.

## రూ.2లక్షలపైన రుణం ఉంటే త్వరలో మాఫీ చేస్తాం: తుమ్మల

**తెలంగాణ వీణ/హైదరాబాద్:ఆగస్టు 23 :** రూ.2లక్షలకు పైగా రుణం ఉన్నవారికి త్వరలోనే దశలవారీగా మాఫీ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో తలెత్తిన సమస్యలపై వ్యవసాయశాఖ అధికారులతో చర్చించారు.కుటుంబ నిర్ధారణ లేని 4,24,873 ఖాతాల వివరాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. అందుకోసం కొత్త యాప్ తీసుకొచ్చామన్నారు. అధికారులు రైతుల ఇళ్లకు వెళ్లి ఫిర్యాదులు స్వీకరిస్తున్నారని మంత్రి వెల్లడించారు.





## అనిల్ అంబానీకి భారీ షాక్..

**తెలంగాణ వీణ/హైదరాబాద్:ఆగస్టు 23 :** ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ స్టాక్మార్కెట్లో ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించకుండా సెబీ ఐదేళ్ల పాటు నిషేధం విధించింది.'రిలయన్స్ హెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్హెచ్ఎఫ్ఎల్)లో కీలకంగా వ్యవహరించిన మాజీ అధికారులు సహా, మరో 27 సంస్థలపైనా నిషేధం విధిస్తున్నట్లు శుక్రవారం వెల్లడించింది. నిధుల మళ్లింపు ఆరోపణల నేపథ్యంలోనే ఈ చర్యలు తీసుకున్నట్లు మార్కెట్ వాచ్డాగ్ స్పష్టం చేసింది. అనిల్ అంబానీపై సెబీ రూ.25 కోట్ల జరిమానా కూడా విధించింది. సెక్యూరిటీ మార్కెట్లతో సంబంధం ఉండే ఎలాంటి కార్యకలాపాల్లోనూ పాల్గొనకూడదని ఆంక్షలు విధించింది.ఏ నమోదిత కంపెనీ, సెబీలో రిజిస్టర్ అయిన మధ్యవర్తిత్వ సంస్థల్లో డైరెక్టర్ సహా ఎలాంటి కీలక పదవుల్లో ఉండకూడదని ఆదేశించింది. మరోవైపు రిలయన్స్ హెూమ్ ఫైనాన్స్ను సైతం సెక్యూరిటీ మార్కెట్ల నుంచి ఆర్నెల్ల పాటు నిషేధించింది. పైగా రూ.6 లక్షల జరిమానా కూడా విధించింది. ఆర్డర్ అందిన 45 రోజుల్లోగా ఈ పెనాల్టీని చెల్లించాలని మార్కెట్ వాచ్డాగ్ ఆదేశించింది.

## ప్రజావాణికి పెరుగుతున్న సందర్శకులు

**● కొత్తగా 1150 దరఖాస్తులు రాక**

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 23 :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 1150 దరఖాస్తులు అందాయి. ఎస్సీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 610, విద్యుత్ శాఖ, సింగరేణి కి సంబంధించి 115, పౌరసరఫరాల శాఖకు సంబంధించి 113, మైనారిటీ వెల్ఫేర్‌కు సంబంధించి 85, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 69, ఇతర శాఖలకు సంబంధించి 158 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## యూట్యూబర్ హర్ష అరెస్టు



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 23 :** పబ్లిక్ ప్లేసుల్లో ఇబ్బందికరమైన రీల్స్ చేస్తే.. కేసులు నమోదు చేస్తామని తెలంగాణ పోలీసు శాఖ శుక్రవారం హెచ్చరించింది. బైకులతో రోడ్లపై స్టంట్స్ చేయడం, డబ్బులు వెదజల్లడం, రీల్స్ చేయడం, వీడియోల కోసం పిచ్చి చేష్టలకు పాల్పడి ప్రజలకు ఇబ్బంది కలిగించడం చట్టరీత్యా నేరమని తెలిపింది. వ్యూస్, సబ్‌స్క్రైబర్స్ పెరగడం కోసం మోతీనగర్‌కు చెందిన హర్ష అనే యూట్యూబర్ రోడ్లపై డబ్బు వెదజల్లడంపై కొందరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అతన్ని అరెస్టు చేసినట్టు పేర్కొంది.

## రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుచేయండి

**● మంత్రులకు ఎమ్మార్పీఎస్ వినతి**

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 23:**ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు మేరకు రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుకు కృషిచేయాలని పలువురు మంత్రులకు ఎమ్మార్పీఎస్ బృందం శు క్రవారం విన్నవించింది.వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు, సామాజికవేత్తలు కలిసి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావును కలిశారు.వర్గీకరణపై త్వరగా నిర్ణయం తీసుకునేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యేలు క వ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, కాలే యాదయ్య, మందుల సామే ల్, ప్రొఫెసర్ మల్లేశం, ప్రొఫెసర్ కాసీం, కొండేటి మల్ల య్య, విజయ్‌కుమార్, బాపిరాజు, మేడి పాపయ్య, గోవింద్ నరేశ్ పాల్గొన్నారు.

## కలెక్టర్లు హాస్టళ్లలో రాత్రిబస చేయాలి : సీఎస్



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 23** :రాష్ట్రంలోని సంక్షేమ గురుకుల హాస్టళ్లను నెలలో ఒకరోజు తప్పక విజిట్ చేయాలని, రాత్రి అక్కడే నిద్రించాలని కలెక్టర్లను ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. శు క్రవారం ఉత్తర్వులు జారీచేశారు.జిల్లా జ్యురిస్డిక్షన్ పరిధిలోని గురుకులాలు, సంక్షేమహాస్టళ్లను నెలలో ఒకరోజు తప్పక సందర్శించాలని పేర్కొన్నారు. గురుకులాల, హాస్టళ్ల పనితీరును మెరుగుపరచాలని సూచించారు.

## బీఆర్ఎస్ నేత జిట్టా బాలకృష్ణారెడ్డికి అస్వస్థత



**తెలంగాణ వీణ/యాదాద్రి భువనగిరి: ఆగస్టు 23 :** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అస్వస్థతకు గురయ్యారు. బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్‌తో 35 రోజులుగా సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. వైద్యులు ప్రస్తుతం ఐసీయూలో ఉంచి ఫ్లూయిడ్స్ అందిస్తున్నారు. జిట్టా నెమ్మదిగా కోలుకుంటున్నారని, ఎవరూ అధైర్య పడొద్దని జిట్టా యువసేన తెలిపింది. జిట్టా త్వరగా కోలుకోవాలని భగవంతుడిని వేడుకుందామని పేర్కొంది. జిట్టా ఆరోగ్య పరిస్థితిపై భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డితో పాటు వివిధ పార్టీల నేతలు ఆరా తీశారు.

## మంకీపాక్స్ నోడల్ కేంద్రంగా గాంధీ, ఫీవర్ హాస్పిటల్స్




**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 23:** కరోనా వైరస్ అనంతరం ఎలాంటి వైరస్‌లు వచ్చినా జనాలు కొంత భయాందోళనకు గురవుతున్నారు. ఈ క్రమంలోనే మంకీపాక్స్ అనే వైరస్ ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా అలజడి సృష్టిస్తోంది. రోజురోజుకు పెరుగుతున్న కేసుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని ప్రపంచ ఆరోగ్య సంస్థ అన్ని దేశాలను అప్రమత్తం చేసింది. ఇందులో భాగంగానే కేంద్ర వైద్య, ఆరోగ్యశాఖ సూచనల మేరకు తెలంగాణ సర్కార్ సైతం మంకీపాక్స్‌ను ఎదుర్కొనే దిశగా ముందస్తు చర్యలు ప్రారంభించింది.రాష్ట్రంలో ఒక వేల కేసులు నమోదైతే చికిత్స అందించేందుకు గాంధీ, నల్లకుంట ఫీవర్ హాస్పిటల్స్‌ను నోడల్ కేంద్రాలుగా ప్రకటించింది. గాంధీలో 14 పడకలతో కూడిన మంకీపాక్స్ వార్డును ఏర్పాటు చేసింది. ఎక్కడైన మంకీపాక్స్ కేసులు నమోదైనా లేక అనుమానిత లక్షణాలున్నా ఆ రోగులకు ఈ ప్రత్యేక ఐసోలేషన్ వార్డులో చికిత్స అందించనున్నట్లు గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాజ్‌కుమారి వెల్లడించారు. స్త్రీ, పురుషులకు వేర్వేరుగా వార్డులను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు ఎక్కడా కూడా కేసులు నమోదు కాలేదని, ముందుజాగ్రత్త చర్యగా రాష్ట్ర ప్రభుత్వం సూచన మేరకు మంకీపాక్స్ వార్డులను ఏర్పాటు చేసినట్లు సూపరింటెండెంట్ డా.రాజ్‌కుమారి స్పష్టం చేశారు. ఈ వైరస్‌కు ప్రత్యేక చికిత్స అంటూ ఏమి లేదని, సపోర్టింగ్ ట్రీట్‌మెంట్ మాత్రమే ఉంటుందన్నారు.**ఫీవర్ హాస్పిటల్‌లో..** నల్లకుంట ఫీవర్ హాస్పిటల్‌లో సైతం ముందుజాగ్రత్త చర్యగా 6 పడకలతో మంకీపాక్స్ వార్డును ఏర్పాటు చేసినట్లు దవాఖాన ఆర్ఎంవో డా.జయలక్ష్మి తెలిపారు. మంకీపాక్స్ బాధితులకు, అనుమానిత లక్షణాలున్న వారికి నిర్ధారణ పరీక్షలు చేసి, ఈ వార్డులో చికిత్స అందించేందుకు అన్నిరకాల ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఎలాంటి కేసులుగాని, అనుమానిత కేసులు గాని రాలేదని, కేవలం ముందుజాగ్రత్త చర్యగా మాత్రమే ఈ వార్డును ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

## ఎంఎల్‌సి కవితతో హరీశ్ రావు ములాఖత్



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ:ఆగస్టు 23 :** మాజీ మంత్రి హరీశ్ రావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నేడు తీహార్ జైలులో ఎంఎల్ సి కవితతో కలిశారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. నిన్న జైలులో అస్వస్థతకు గురైన కవితకు ఢిల్లీ ఎయిమ్స్ డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. లిక్కర్ కేసులో కవిత బెయిల్ పిటిషన్ పై ఈ నెల 27న సుప్రీంకోర్టులో విచారణ జరుగనున్నది.

## ఉక్రెయిన్ చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

తెలుపుతూ స్థానిక మ్యూజియంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించారు. కాగా, రష్యా-ఉక్రెయిన్ సంక్షోభం పరిష్కార మార్గాలపై ఇరువురు నేతలు చర్చించనున్నారు. అంతకుముందు రెండు రోజుల పోలెండ్ పర్యటనను ముగించుకున్న ప్రధాని మోదీ.. అక్కడి నుంచి 10 గంటల పాటు రైల్‌ఫోర్స్ వన్ రైలులో ప్రయాణించి ఉక్రెయిన్ చేరుకున్నారు. రష్యా- ఉక్రెయిన్.. పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్న దేశాలు. అలాంటి దేశాల మధ్య యుద్ధం ఆపే దిశగా ప్రధాని మోదీ శాంతిమంత్రమెయ్యాలని చూస్తున్నారు. అందుకే రష్యాలో పర్యటించిన ఆరు వారాల తర్వాత ఉక్రెయిన్‌లో పర్యటిస్తున్నారు. 22వ ఇండియా-రష్యా శిఖరాగ్ర సమావేశానికి పుతిన్ ఆహ్వానంతో ఈ ఏడాది జులై 8న మాస్కోలో పర్యటించారు ప్రధాని మోదీ. ఈ సందర్భంగా పుతిన్‌ను మోదీ ఆత్మీయంగా అలింగనం చేసుకోవడం, వారిరువురూ ఆప్యాయంగా మాట్లాడుకున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో మోదీ రష్యా వైపు ఉన్నారన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. మోదీ రష్యా పర్యటించిన రోజే కీవ్‌లోని ఓ ఆస్పత్రిలో దాడి జరిగింది. రష్యా జరిపిన దాడిలో 37 మంది చిన్నారులు మృతి చెందారు. వారి మరణంపై ఆగ్రహం వ్యక్తం చేసిన జెలెన్‌స్కీ మోదీపై విమర్శలు గుప్పించారు. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య నాయకుడు అక్కడికి వెళ్లి ప్రపంచంలోని అతిపెద్ద క్రిమినల్‌ను కౌగిలించుకోవడం చాలా బాధకరం అని వ్యాఖ్యానించారు. అయినప్పటికీ సమస్యను పరిష్కరించుకోవాలంటే ఘర్షణకు దిగకుండా.. చర్చలు జరిపి పరిష్కరించుకోవాలని మొదటి నుంచి రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య సఖ్యత కోరుకుంటున్న మోదీ.. తాజా ఉక్రెయిన్‌లో పర్యటించడంపై ప్రపంచ దేశాలు తాజాగా పరిణామాల్ని ఆసక్తికరంగా గమనిస్తున్నాయి.్ ÷లెన్‌స్కీతో ప్రధాని మోదీ రెండో సారి భేటీ అయ్యారు. తొలిసారి ఈ ఏడాది ఇటలీలోని అపులియాలో జరిగిన జీ7 శిఖరాగ్ర సందర్భంగా జెలెన్‌స్కీని కలిశారు. ఆ సమావేశంలో ఉక్రెయిన్-రష్యా మధ్య నెలకొన్న సమస్యల్ని పరిష్కరించేందుకు భారత్ తన శక్తిమేర ప్రయత్నిస్తోందని, చర్చలు-దౌత్యం ద్వారా శాంతికి మార్గం ఉంటుందని ఉక్రెయిన్ అధ్యక్షుడికి ఆయన తెలిపారు. ఉక్రెయిన్‌లో వివాదానికి పరిష్కారం కనుగొనడంలో భారత్ చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉందని జెలెన్‌స్కీకి ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.

## కాశ్మీర్ ఎన్నికల్లో పొత్తు పొడుపు

**● కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్‌ల సీట్ల షేరింగ్**

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,ఆగస్టు 23 :** జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. 90 అసెంబ్లీ స్థానాలకు జరిగే ఎన్నికల్లో ఫరూక్ అబ్దుల్లా సారథ్యంలోని నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్పా పార్టీ మధ్య పొత్తు అవగాహన కుదిరింది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 18న 24 స్థానాలకు జరిగే తొలివిడత ఎన్నికల్లో 13 స్థానాల్లో నేషనల్ కాన్ఫరెన్స్, 10 స్థానాల్లో కాంగ్రెస్, ఒక స్థానంలో సీపీఎం పోటీ చేయనున్నాయి. 24 సీట్లలో 16 సీట్లు కశ్మీర్‌లో ఉండగా, 8 సీట్లు జమ్మూలో ఉన్నాయి. ఫరూక్ అబ్దుల్లా నివాసంలో ఆయనతో లోక్‌సభలో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సమావేశమయ్యారు. అనంతరం సీట్ల షేరింగ్‌పై తాజా ప్రకటన వెలువడింది. నేషనల్ కాన్ఫరెన్స్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 12 కీలక హామీలు ఉన్నాయి. వాటిలో 370 అధికరణ పునరుద్ధరణ, జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా కల్పించడం, 2000లో అప్పటి అసెంబ్లీలో ఆమోదించిన అటానమీ రిజల్యూషన్ అమలు వంటివి ఉన్నాయి. నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ పొత్తు ప్రకటనను సీపీఎం నేత తరిగామి స్వాగతించారు. 2019లో 370వ అధికరణను రద్దు చేయడం,రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించడంతో తలెత్తిన పరిస్థితులు, ఎదురవతున్న సవాళ్ల నేపథ్యంలో ఎన్నికల ముందు పొత్తు అనివార్యమని అన్నారు. జమ్మూకశ్మీర్ ప్రజల భావోద్వేగాలకు అనుగుణంగా జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణకు 'ఇండియా' కూటమి తొలి ప్రాధాన్యత ఇస్తుందని రాహుల్ గాంధీ తెలిపారు. జమ్మూకశ్మీర్, లఢక్ ప్రాంత వాసులు తమ ప్రజాస్వామిక హక్కులను తిరిగి పొందేలా చేయడమే తమ పార్టీ ఉద్దేశ్యమని అన్నారు.



## ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు మేం సిద్ధం

**● తెలంగాణలో జాతీయ క్రీడకు అవకాశం**

**● గతంలో నిర్వహించిన అనుభవం ఉంది**

**● కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయతో సిఎం రేవంత్**



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,ఆగస్టు 23 :** ఒలింపిక్స్, ఆసియన్, కామన్‌వెల్త్ గేమ్స్ వంటి జాతీయ, అంతర్జాతీయ క్రీడలు తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర క్రీడల శాఖ మంత్రి మనుసుఖ్ మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు హైదరాబాద్ ను వేదిక చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్రమంత్రి మనుసుఖ్ మాండవీయాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి సీఎం భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. జాతీయ, అంతర్జాతీయ క్రీడలు నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు తెలంగాణలో ఉన్నాయని కేంద్ర మంత్రి మాండవీయకు తెలిపారు. హైదరాబాద్‌లోని స్టేడియాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈత కొలనులు, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాలు, సింథటిక్ అ÷-లథెటిక్ ట్రాక్స్, ఫుట్‌బాల్ గ్రౌండ్స్, స్కేటింగ్ ట్రాక్స్, వాటర్ స్పోర్ట్స్, ఇతర క్రీడలకు సంబంధించీ వసతులు ఉన్నాయని సీఎం వివరించారు. 2002లో నేషనల్ గేమ్స్, 2003లో ఆఫ్రో-ఏషియన్ గేమ్స్, 2007లో ప్రపంచ మిలటరీ గేమ్స్ హైదరాబాద్ వేదికగా జరిగిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. తెలంగాణలో యువత క్రీడా నైపుణ్యాల వెలికితీసేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. స్పోర్ట్స్ యూనివర్సిటీల్లో క్రీడలకు సంబంధించిన అన్నీ రకాల శిక్షణ, పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆయనకు చెప్పారు. విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అవసరమైన ఆర్థికసాయం అందజేయాలని మాండవీయను కోరారు. క్రీడా వసతుల అభివృద్ధి కోసం ఖేలో ఇండియా పథకం కింద విడుదల చేసే నిధుల మొత్తాన్ని తెలంగాణకు పెంచాలని విన్నవించారు. జీఎంసీ బాలయోగి స్టేడియం, షూటింగ్ రేంజ్, ఎల్బీ స్టేడియం, హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం అభివృద్ధికి సమర్పించిన డీపీఆర్‌లను ఆమోదించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## ప్రజాపాలనలో పూర్తిగా పడకేసిన ప్రజారోగ్యం..

(మొదటి పేజీ తరువాయి)

తీసుకొచ్చారని మండిపడ్డారు.అధికారిక లెక్కల ప్రకారమే ఈ ఏడాదిలో దాదాపుగా 5,700 డెంగీ కేసులు నమోదయ్యాయని, కానీ అనధికారికంగా దీనికి పది రెట్లు ఎక్కువగా ఈ సంఖ్య ఉంటుందని తెలిపారు. డెంగీకి సరైన సమయంలో చికిత్స అందకపోవడం వల్ల ఒక్క డెంగీతోనే ఇటీవల దాదాపు 50 మంది చనిపోయారని, ఇందులో చిన్నపిల్లలు కూడా ఉండటం అత్యంత బాధాకరమన్నారు. మొన్నటికి మొన్న ఒక్క రోజులోనే డెంగీతో ఐదుగురు చనిపోయిన సంఘటన ప్రతిఒక్కరిని కలిచివే సిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు నెలలుగా విష జ్వరాల బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాస్పత్రుల్లో సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం, సరిపడా మందులు కూడా లేని కారణంగా జనం ప్రైవేట్ హాస్పిటల్స్ వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని ప్రైవేటు ఆసుపత్రులు పేద, మధ్యతరగతి ప్రజల జేబులు గుల్ల చేస్తున్నాయని మండిపడ్డారు. కానీ ఒక్కసారి ప్రాణం పోతే ఏం చేసినా తిరిగి తీసుకురాలేమనే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఇకనైనా గ్రహించాలని కేటీఆర్ స్పష్టంచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వర్షాకాలానికి ముందే ప్రజారోగ్యంపై సమీక్షలు, ముందస్తు ప్రణాళికలు ఉండేవని, ప్రభుత్వ సన్నద్ధత వల్ల జ్వరాలు ప్రబలకుండా అన్నిరకాల చర్యలు తీసుకునే వారిమని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ ముందుచూపు లేకపోవడం వల్లే రాష్ట్రంలో ప్రజారోగ్యం పతనావస్థకు చేరుకుందని కేటీఆర్ మండిపడ్డారు.సీఎం రేవంత్ రెడ్డి రాజకీయాలపై దృష్టి పెట్టడం మాని రాష్ట్రంలో విజృంభిస్తున్న డెంగీ, మలేరియా ఇతర విషజ్వరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పారిశుధ్య నిర్వహణకు పెద్దపీట వేస్తే సగం సమస్య పరిష్కారమవుతుందని కేటీఆర్ సూచించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక కేంద్రాల్లో అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని, వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించి వారి ప్రాణాలను కాపాడాలని కేటీఆర్ బహిరంగ లేఖలో ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు.

## మహిళా జర్నలిస్టు దాడిపై స్పందించిన మహిళా కమిషన్

**తెలంగాణ వీణ/కొండారెడ్డిపల్లె:ఆగస్టు 23 :**ముఖ్యమంత్రి సొంతూరు కొండారెడ్డిపల్లెలో మహిళా జర్నలిస్టులపై జరిగిన దాడి ఘటన పట్ల మహిళా కమిషన్ స్పందించింది. ఈ ఘటనపై సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని నాగర్‌కర్నూలు ఎస్పీకి మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద లేఖ రాశారు. నిందితులపై తీసుకున్న చర్యలను పేర్కొంటూ నివేదిక ఇవ్వాలని కూడా ఆదేశించారు.కొండారెడ్డిపల్లెలో దాడికి గురైన మహిళా జర్నలిస్టులు సరిత, విజయా రెడ్డి శుక్రవారం నేరెళ్ల శారదను కలిశారు. తమపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించారు. తమపై కాంగ్రెస్ వర్గీయులు దాడి చేశారంటూ ఈ జర్నలిస్టులు గురువారం స్థానిక పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు.రుణమాఫీపై రైతుల అభిప్రాయాలు తెలుసుకోవడానికి ముఖ్యమంత్రి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లికి వీరిద్దరు వెళ్లారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన దాదాపు 150 మంది తమను చుట్టుముట్టి అసభ్యంగా ప్రవర్తించినట్టు ఆరోపించారు. 'ఇక్కడ మీకేం పని?' అంటూ తమపై దౌర్జన్యానికి దిగారని ఆ జర్నలిస్టులు తెలిపారు. తాము రైతుల నుంచి సేకరించిన అభిప్రాయాలకు సంబంధించిన మెమొరీ కార్డులను లాక్కున్నారని కూడా వారు ఆరోపించారు. ఈ ఘటనపై వారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు మహిళా కమిషన్‌కు వినతిపత్రం అందించారు.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి 8328209811

# రైతు వేదికలు ఏర్పాటు చేసి పూర్తి రుణమాఫీకై నివారణ చర్యలు

**తెలంగాణ వీణ/హైదరాబాద్, ఆగస్టు 23:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని మూడు దశల్లో చేపట్టింది. ఆగస్టు 15వ తేదీ వరకు మూడు దఫాలుగా రుణమాఫీ చేసింది. రూ. 2లక్షల వరకు రుణం తీసుకున్న రైతులందరికీ విడతలవారీగా మాఫీ చేసింది. అయితే కొంతమంది రైతులు రుణమాఫీ అయిందని సంతోషం వ్యక్తం చేస్తుండగా ఇంకొంతమంది అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు రుణ మాఫీ అయ్యేందుకు అన్ని అర్హతలు ఉన్నా మాఫీ కాలేదంటూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. తమ వేదనను అధికారులకు చెబుతున్నారు. తమకు రుణం ఎందుకు మాఫీ కాలేదంటూ అధికారులను నిలదీస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. అయితే సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణ మాఫీ




అందించేందుకు భరోసా ఇచ్చేలా కార్యాచరణకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల వ్యవసాయ శాఖాధికారుల కార్యాలయాల్లో ఏవోలు అన్నదాతలకు అందుబాటులో ఉంటారు. మండలంలో ఉన్న అన్ని బ్యాంకు శాఖలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు వ్యవసాయ అధికారులే బాధ్యత వహిస్తారు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను తీసుకుని వాటిని క్రాప్ లోన్ వీవర్స్ పోర్టల్లో ఉన్న సమాచారంతో సరిపోల్చి చూస్తారని అందులో ఉన్న వివరాలను రైతులకు తెలియజేస్తారు. దీని ద్వారా రైతుకు బ్యాంకు రుణం ఎందుకు మాఫీ కాలేదో తెలిసిపోతుంది. సాకేతిక కారణాలు కూడా ఇందులో తెలిసిపోతాయని ఒక ప్రకటనలో తెలియజేశారు..

# రుణమాఫీ జరిగిన వారే రాస్తారోకో చేయడం సిగ్గుచేటు



తెలంగాణ వీణ/సుల్తానాబాద్ : రుణమాఫీ జరిగిన వారే రాస్తారోకో చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, శ్రీగిరి శ్రీనివాస్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతుల అభ్యున్నతికి నిరంతరం పాటుపడుతున్నారని ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేయడం దేశంలో ఎక్కడ జరగలేదని రైతులందరూ సంతోషం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకుంటున్నారని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులను ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే అసూయతో రోడ్లెక్కడం సిగ్గుచేటు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ,మంత్రి శ్రీధర్ బాబు ,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆధ్వర్యంలో ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని,బిఆర్ఎస్ నాయకులు ఇవన్నీ చూస్తూ తట్టుకోలేకపోతున్నారని అన్నారు. సుల్తానాబాద్ సొసైటీలో 1120 మందికి దాదాపు 6 కోట్ల పైన రైతులకు రుణమాఫీ జరిగిందని, కొన్ని సాంకేతిక కారణాలతో కొందరిది ఆగిపోవడంతో రైతు వేదికల్లో అధికారులు వాటిని సరి చేసే క్రమంలో నిరంతరం పనిచేస్తున్నారని అన్నారు. రైతు భరోసా క్రింద రైతులకు ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు కూడా ఇస్తానని సీఎం ప్రకటించారని పేర్కొన్నారు. టిఆర్ఎస్ నాయకులు రుణమాఫీ జరిగిన వారు తిరిగి ప్రభుత్వానికి ఇచ్చి అప్పుడు రోడ్డు ఎక్కాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య, కుమార్ కిషోర్, రాజలింగం, సురేష్ రెడ్డి ,రవి ,శ్రీను,విజయ్ తదితరులు పాల్గొన్నారు..

# హనుమకొండలో ఏకశిలా హాస్పిటల్‌లో తొలి కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతం..

**తెలంగాణ వీణ/హనుమకొండ, ఆగస్టు 23:** తెలంగాణలో (హైదరాబాద్ మినహా) తొలి కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతం అయిందని ఏకశిలా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.రమేష్, చైర్మన్ కరుణాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఏకశిలా హాస్పిటల్ మేనేజ్మెంట్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ రమేష్, చైర్మన్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రాయపర్తి గ్రామానికి చెందిన గాదె విజయ్ కుమార్ గత 7 సంవత్సరాలుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ.. 3 సంవత్సరాలుగా దయాలసిస్సై చికిత్స తీసుకుంటున్నారు. ఏకశిలా హాస్పిటల్ లోని నెఫ్రాలజిస్టులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, డాక్టర్ నవీన్ కుమార్ సూచన మేరకు, తన మిత్రుడు డయాలసిస్ టెక్నికల్ మేనేజర్ రమేష్ ప్రోత్సాహంతో కిడ్నీ మార్పిడి శశిర చికిత్స చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో




భార్య భర్తలు ఇద్దరినీ వైద్య బృందం సునితంగా పరీక్షించి శశిర చికితకు వెళ్ళవచ్చని నిర్ణయించారు. ఈ మేరకు శశిర చికిత్సలో ట్రాన్స్ ప్లాంట్ యూరాలజిస్టులు డాక్టర్ జయరాం రెడ్డి, డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ రాంప్రసాద్ రెడ్డి, డాక్టర్ శివకుమార్, నెఫ్రాలజిస్టులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, డాక్టర్ నవీన్ కుమార్, అనస్తియా డాక్టర్ రమేష్ గార్ల ఆధ్వర్యంలో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతం చేశారు. ఈ శశిర చికిత అనంతరం కూడా దాత గ్రహీతలు ఆరోగ్యంగా ఉన్నారని నెఫ్రాలజిస్టులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, డాక్టర్లు, వైద్య బృందం, హాస్పటల్ ఆర్ ఎం ఓ డాక్టర్ వెంకటరెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీదేవి, పి ఆర్వో రాజు, జగన్మోహన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీ జితేందర్‌ని కలిసిన జర్నలిస్టులు

**తెలంగాణ వీణ/మహబూబ్ నగర్:** డీజీపీ జితేందర్‌ను మహిళా జర్నలిస్టులు శుక్రవారం డీజీపీ కార్యాలయంలో కలిశారు. నిన్న కొండారెడ్డిపల్లిలో రుణమాఫీ కవరేజ్ కోసం వెళ్లిన మహిళా జర్నలిస్ట్ లపై జరిగిన దాడిపై ఫిర్యాదు చేశారు.దోషులను గుర్తించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందేజేశారు.శారు.కాగా రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటున్న రుణమాఫీపై రైతుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వగ్రామమైన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొండారెడ్డిపల్లి వెళ్లిన మహిళా జర్నలిస్టులపై పట్టపగలే దాడి జరిగిందని తెలిపారు .



# క్రెడాయ్ ప్రాపర్టీ షోను ప్రారంభించిన మంత్రి

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** నాగోల్ మెట్రో స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన క్రెడాయ్ ప్రాపర్టీ షోను శుక్రవారం రోజున ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు.ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, క్రెడాయ్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.

# సీపీఎస్ బ్లాక్ డే భాగంలో నిరసన తెలిపిన ఉపాధ్యాయులు

**- సీపీఎస్‌ను రద్దుచేసి తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలవాలి**




**తెలంగాణ వీణ/పాపన్నపేట,ఆగస్టు23:**గత ప్రభుత్వం తెచ్చిన జిఓఎంఎస్ 28కు వ్యతిరేకం గా సీపీఎస్ బ్లాక్ డే లో భాగంగా పొడిచన్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్లు ధరించి తమ నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా సీపీఎస్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ...ఇప్పటివరకు దేశంలో హిమాచల్ ప్రదేశ్,ఝార?ండ్,పంజాబ్,చత్తీస్గడ్, రాజస్థాన్ రాష్ట్రాలలో పాత పెన్షన్ అమలులో ఉందని మన రాష్ట్రంలో కూడా పాత పెన్షన్ అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు జి.శ్రీనివాస్,ˉ ఽ.కిషన్,డాక్టర్.బి.దేవయ్య,పి భద్రయ్య, జి.భవాని ప్రసాద్, శివలింగగౌడ్, శివశంకర్,డి.గన్ను జి.సుబ్బారావు,పాషా,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాజిల్ హుస్సేన్,పంతుల రమేష్,కన్నారెడ్డి పాల్గొన్నారు.



# కుండీలలో నిల్వ ఉన్న నీటిని తొలగించాలి: మున్సిపల్ కమిషనర్ టీ మోహన్

**తెలంగాణ వీణ/కోరుట్ల, ఆగస్టు 23:** మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ శుక్రవారం డ్రై డే పురస్కరించుకొని కమిషనర్ మాట్లాడుతూ పదవ వార్డులో రోడ్లపై ఉన్నటువంటి కుండీలలో నిల్వ ఉన్న నీటిని తొలగించి కుండీని బోర్లా పెట్టిం చడం జరిగిందని తెలిపినారు ప్రజలు ఇళ్లలో ఉన్న కుండీలలో నీరు నింపి వాడకుండా పెట్టకండి అలా ఉంచితే ఆ నీటిలో ఆంటీ లార్వా తయారై డెంగ్యూ వ్యాధులు రావచ్చును ప్రజలందరూ మీ ఇళ్లలో ఉన్నటువంటి కుండీలలో నిల్వ ఉన్న నీటిని మూడు రోజులకు ఒకసారి తొలగించాలని తెలిపినారు అనివార్డులలో ఆంటీ లార్వా స్ప్రే ఫాగింగ్ చేయించ బడుతుందని తెలిపినారు వన మహోత్సవంలో భాగంగా నేషనల్ హైవే నాటిన చెట్లను కటింగ్ చేస్తూ సర్వ సుందరంగా తీర్చిదిద్దు తున్నామని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ముజీబ్ నిజాం అశోక్ నరేష్ పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీఓ



**తెలంగాణ వీణ/మంథని:** మంథని పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలను మంథని ఆర్డీవో హనుమాన్ నాయక్ ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. వాష్ రూమ్ డార్మెటరీని పరిశీలించి, హాస్టల్లో విద్యార్థులు సేవించే మంచినీటి కోసం ఆరా తీశారు. హాస్టల్ పరిసరాల్లో పరిశుభ్రత డ్రైనేజీ సిస్టన్ని పరిశీలించి దోమల నివారణకు పాంగింగ్ మిషన్ ద్వారా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. వంట రూమ్ ను పరిశీలించి బియ్యం కూరగాయల నిలువలను పరిశీలించారు. తర్వాత హాస్టల్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు.విద్యార్థుల సంరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. ప్రిన్సిపల్ శ్రీనాథ్ తో పాటు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు..

# సికింద్రాబాద్ ప్యారడైజ్ హెూటల్లో మంటలు

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** నిత్యం కస్టమర్లతో రద్దీగా ఉండే సికింద్రాబాద్ ప్యారడైజ్ హెూటల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో హెూటల్ సిబ్బందితో పాటు కస్టమర్లు తీవ్ర భయాందోళనకు గురై తినే ప్లేట్లను వదిలి బయటకు పరుగులు తీశారు. వెంటనే అప్రమత్తమైన హెూటల్ స్టాఫ్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రాణ హాని జరగలేదు. ఎవరూ గాయపడలేదు. కిచెన్ నుంచి భారీ ఎత్తున మంటలు రావటం చూసిన పని వారు కస్టమర్లు వెంటనే అప్రమత్తం అయ్యి బయటకు పరుగులు తీశారు. సిబ్బంది సైతం సకాలంలో స్పందించి మంటలను అదుపు చేయటంతో పెను ప్రమాదం తప్పింది.హెూటల్ కిచెన్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. కస్టమర్లకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో హెూటల్ సిబ్బందితో పాటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ఆపన్న హస్తం అందించిన ఆది

### - కంపెనీ అధికారులకు లేఖ రాసిన ప్రభుత్వ విప్ - మహేష్ తిరుగు ప్రయాణానికి తగిన ఏర్పాటు చేస్తున్నామని వెల్లడి

**తెలంగాణ వీణ/రాజన్న సిరిసిల్ల:**సిరిసిల్ల జిల్లా ముష్టిపల్లి గ్రామానికి చెందిన చీమల సంతోషి వ్యవసాయ పనులను ముగించుకొని ఇంటికి తిరుగు ప్రయాణం అయ్యే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందగా.. సంతోషి భర్త చీమల మహేష్ నెల రోజుల క్రితం బ్రతుకుదేరువు నిమిత్తం సౌదీ అరేబియాకు వెళ్లి దమంలోని నెస్మా, పార్టనర్ కంపెనీలో పని చేస్తున్నాడు.. సంతోషి మృతి చెందడంతో చీమల మహేష్ ను భారతదేశానికి త్వరగా తీసుకురావాల్సిందిగా మహేష్ బంధువులు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ని సంప్రదించగా,తక్షణమే స్పందించిన ప్రభుత్వ విప్ చీమల మహేష్ ను త్వరగా స్వదేశానికి పంపించాల్సిందిగా కోరుతూ సౌదీ అరేబియా దమంలోని నెస్మా, పార్టనర్ కంపెనీ వారికి లేఖ రాసి అధికారులతో మాట్లాడడం జరిగింది.. వెంటనే కంపెనీ వారు స్పందించి చీమల మహేష్ భార్య మృతికి సంతాపం తెలియజేస్తూ అతన్ని భారతదేశానికి పంపించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, శుక్రవారం స్వదేశానికి పంపిస్తున్నట్లు పేర్కొన్నారు.ఆపదలో ఉన్నామని ఆది శ్రీనివాస్ అన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



**తెలంగాణ వీణ/కోరుట్ల, ఆగస్టు 23:** ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట్, డబ్బా,వర్షకొండ, కోమటి కొండాపూర్, ఎర్దండి,ములరాంపూర్, బర్తిపూర్, వేములకుర్తి, యామపూర్, ఫకీర్ కొండాపూర్,తిమ్మాపూర్, గోధుర్, ఇబ్రహీంపట్నం,కోజన్ కొత్తూర్, కేషపూర్ గ్రామాల్లో ఇరవై లక్షల డెబ్బై రెండు వేల నాలుగు వందల రూపాయల విలువగల 74 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల గ్రామాలకి వెళ్లి పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఆయన వెంట బిఆరెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకున్ని సన్మానించిన ఎమ్మెల్యే సంజయ్



**తెలంగాణ వీణ/కోరుట్ల, ఆగస్టు 23:** ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శివరాజం కుమారుడు రాజు ఇటీవలే పీఆర్ ఏఈగా ఉద్యోగం పొందగగా రాజుని సన్మానించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

## ఎమ్మెల్సీకీ శుభాకాంక్షలు తెలిపిన రాపోలు భాస్కర్...

**తెలంగాణ వీణ/హైదరాబాద్, ఆగస్టు23:** ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ హైకోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్ ఈ సందర్భంగా రాపోలు భాస్కర్ మాట్లాడుతూ శాసనమండలి సభ్యునిగాఎన్నికైనందుకు ఎంతో సంతోషంగా ఉంది అన్నారు వారు ఇంకా ఉన్నతంగా ఎంతో ఎత్తుకు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.



# భారతీయ జనతా పార్టీ సికింద్రాబాద్ ముఖ్య నాయకుల సమావేశం

### - బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: మేకల సారంగపాణి

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** సికింద్రాబాద్ నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ సెప్టెంబరు ఒకటో తేదీ నుండి తలపెట్టనున్న సభ్యత నమోదు కార్యక్రమంలో అందరూ చురుకుగా పాల్గొనాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్న భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు ఈసారి మరింత రెట్టింపు ఉత్సాహంతో కార్యకర్తలందరూ పాల్గొనాలని పెద్ద సంఖ్యలో సభ్యత నమోదు చేయించాలని మేకల సారంగపాణి కోరారు. గత ఐదు సంవత్సరాల క్రితం నుండి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతమైందని రానున్న కార్పొరేషన్ ఎలక్షన్ లో గెలుపే ధ్యేయంగా అందరూ కలిసికట్టుగా జంట నగరాలలో నంబర్ వన్ స్థానంలో సికింద్రాబాద్ నియోజకవర్గం నిలబెట్టాలని సారంగపాణి కోరారు. సిద్ధాంతాలు ఆశయాల పనిచేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీని స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున సభ్యత్వం తీసుకోవడానికి సిద్ధంగా



ఉన్నారని మనము ప్రతి ఇంటింటికి వెళ్లి వారిని సభ్యులుగా చేర్చుకోవాలని కోరారు. మహంకాళి సికింద్రాబాద్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి కన్వీనర్ గా ఎన్నికైన కనకట్ల హరి ని సభ్యులందరూ ఘనంగా సన్మానించారు. డివిజన్లు, బూతుల వారిగా సభ్యత్వ నమోదు ఇన్చార్జిలను నియమించుకొని నమోదు కార్యక్రమంలో అందరినీ భాగస్వామ్యం చేయాలని కనకట్ల హరి కోరారు. ఈ సమావేశానికి నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించగా రవి ప్రసాద్ గౌడ్, రాచమల్ల కృష్ణమూర్తి, వేణు యాదవ్,వెంకటేష్ గౌడ్,శారదా మల్లేష్, పోచయ్య, దిలీప్, ఆకారం రమేష్, డివిజన్ అధ్యక్షులు అంబాల రాజేశ్వరరావు, హనుమంతు ముదిరాజ్, రాము వర్మ, శ్రీధర్, రాజేష్ నయర్, సేతు మహేష్, దత్త సాయి తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ చర్చకు సిద్ధమా?: రసమయికి కాంగ్రెస్ నేతల సవాలు

**తెలంగాణ వీణ/కరీంనగర్ :**మానకొండూర్ శాసనసభ్యునిపై చేసిన ఆరోపణలను నిరూపించేందుకు బహిరంగ చర్చకు రావాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాలు విసిరారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ చైర్మన్, పార్టీ ముఖ్య నాయకులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పై చేసిన ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు.తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి మాట్లాడుతూ రసమయి అనుచిత వ్యాఖ్యలు ఆక్షేపణీయమ న్నారు. కవ్వంపల్లిపై చేసిన ఆరోపణలను నిరూపించడానికి అల్గునూరు చౌరస్తాలో బహిరంగ చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. తెల్ల రేషన్ కార్డులు, రుణమాఫీలపై ఆరోపణలను నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు కోసం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తోందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం, ఉచిత విద్యుత్, రూ.500 లకే గ్యాస్ సిలిండర్లు అందిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కష్టకాలంలో కూడా రుణమాఫీ అమలు చేయగలిగిందన్నారు.పార్టీ జిల్లా నాయకుడు అలువాల కోటి మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు తెల్లరేషన్ కార్డులు



ఎందుకు ఇవ్వలేకపోయారని రసమయిని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దద్దమ్మలు విమర్శలకు దిగడం విడ్డూరంగా ఉందన్నారు. అందుకే మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు రసమయి బాలకిషన్ ను తన్ని తరిమేశారని ఆయన విమర్శించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి ఎల్కపల్లి సంపత్ మాట్లాడుతూ బీజేపీలో విలీనమవనున్న వేళ బీఆర్ఎస్ నేతలు ఉనికి కోసం తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. అవినీతిలో కూరుకుపోయిన రసమయి బాలకిషన్ కు అవినీతి గురించి మాట్లాడేందుకు నైతిక హక్కులేదన్నారు. ఇక ముందు కవ్వంపల్లి కుటుంబంపైన,కాంగ్రెస్ ప్రభుత్వంపైన తప్పుడు ఆరోపణలు చేస్తే సహించబోమని ఆయన హెచ్చరించారు. అధికారం అడ్డం పెట్టుకొని అక్రమంగా సంపాదించిన ఆస్తులను బట్ట బయలు చేసి పేద ప్రజలకు పంచే సమయం త్వరలోనే ఆసన్నం కాబోతుందన్నారు.ఈ విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి (మానకొండూర్) ,శంకరపట్నం, గన్నేరువరం, ఇల్లంతకుంట మండల పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి, బస్వయ్యగౌడ్ (శంకరపట్నం), ముస్కు ఉపేందర్ రెడ్డి (గన్నేరువరం), బి.రాఘవరెడ్డి (ఇల్లంతకుంట), మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు, పార్టీ నాయకులు మామిడి అనిల్ కుమార్, మాచర్ల అంజయ్య, కొత్త తిరుపతిరెడ్డి, బుధారపు శ్రీనివాస్, పోలు రాము, కొండల్ రావు, ఆసిక్ పాషా, చింతల లక్ష్మారెడ్డి, బండారు రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గవ్వ రాజేందర్ రెడ్డి, చెన్నబోయిన రవి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, సాయిరి దేవయ్య,వంగల కిషన్ రెడ్డి, నగునూరి శ్రీనివాస్, గుంటి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ధరణికి పట్టిన చెదలు సీసీఎల్ఏ

### - పేరుకుపోతున్న అప్లికేషన్లు - ఇప్పటికే సీసీఎల్ఎలోనే ఒక లక్ష 60 వేల ధరఖాస్తులు..!
### - ఎమ్మార్వో, కలెక్టర్లు అప్రూవల్ చేసినా నో యూజ్ం
### - రివర్ట్ పేరుతో తిప్పి పంపుతున్న అధికారులు
### - నిలదీసిన రైతులతో దురుసు ప్రవర్తన
### - సీసీఎల్ఎలో అప్రూవ్ అయ్యిందంటే అది గగనమే - అన్ని ఉన్నా ఫైల్ అప్రూవ్ కావడానికి నెలల సమయం

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్నట్టుగా ఉంది ధరణి పరిస్థితి. ధరణి మంచి కాన్సెప్టే.కానీ దాని ఇంప్లిమెంటేషనే సరిగ్గా కావడం లేదు.అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. సమస్యల పరిష్కారం కోసం మాడ్యూల్స్ తెచ్చిన ప్రభుత్వానికి...అధికారుల పనితీరుపై పర్యవేక్షణ కరువైంది. ఏదో ఒక వంకతో ఫైళ్లను రిజెక్ట్ చేస్తూ.. రివర్డ్ కొడుతూ రైతులను నానా ఇబ్బందులకు గురి చేస్తు న్నారు. వాస్తవానికి దేశమంతా భూరికార్డులను డిజిలైజేషన్ చేయాలని ఇప్పుడు కాదు,1980 దశకంలోనే కేంద్ర ప్రభుత్వం సూచించింది.అదే దేశవ్యాప్తంగా అమలవుతోంది. భూ రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియను తెలంగాణలో ధరణి పేరుతో అమలు చేస్తున్నారు. కానీ సమస్యలను పరిష్కరించడంలోనే అధికారులు ఫెయిల్ అవుతున్నారు. రకరకాల భూసమస్యల పరిస్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కొన్ని కొత్త మాడ్యూల్స్ తెచ్చింది.కలెక్టర్లు,తహశీల్దార్ లాగిన్స్ లోనే మ్యాగ్జిమం సమస్యలు పరిష్కారం అయ్యేలా వాటిని రూపొందించారు.అయితే ఆ మాడ్యూల్స్ ప్రకారం ఎక్కడ కూడా పనులు అవ్వడం లేదని రైతులు వాపోతున్నారు.ఏదైనా భూసమస్య పరిష్కారం కోసం సంబంధిత మాడ్యూల్స్ కింద మీసేవాలో దరఖాస్తు చేసుకుంటే..అది ఎమ్మార్వో రిపోర్ట్ తో కలెక్టర్ లాగిన్ కి వెళుతుంది.కలెక్టర్ ఆఫీసులో అప్రూవ్ అయిన తర్వాత అది సీసీఎల్ఎ లాగిన్ కి వెళ్తుంది. అయితే సీసీఎల్ఎకి వంద అప్లికేషన్లు వస్తే




దాంట్లో దాదాపు 90 శాతం అప్లికేషన్లు రివర్ట్ కొట్టేస్తున్నారు అక్కడి అధికారులు.ఎందుకిలా అని అడిగితే ఏదో ఒక రీజన్ చెబుతున్నారు.ఇంకా మాకు డీటెయిల్డ్ రిపోర్ట్ కావాలి అని తిప్పి పంపుతున్నారు. అన్ని సరిగ్గా ఉంటేనే కదా సార్ కలెక్టర్ అప్రూవల్ చేసేది. మళ్లీ డీటెయిల్డ్ రిపోర్ట్ ఏంటీ అని ఎవరైన రైతు ప్రశ్నిస్తే వారి పట్ల సీసీఎల్ఎ ఉద్యోగులు దురుసుగా ప్రవర్తిస్తున్నారు. చిరాగ్గా సమాధానం ఇస్తున్నారు. అలా రివర్ట్ కొట్టిన ఫైల్ మళ్లీ సీసీఎల్ఎకు రావాడానికి నెల,రెండు నెలల రోజులు పడుతుంది. వెరిఫికేషన్లు అని, థంబ్ అని ఇలా ఒక్కో ఫైల్ అప్రూవ్ అవ్వడానికి నెలల సమయం పడుతుంది. సీసీఎల్ఎ ఆఫీసుకు ఒక్కో రైతు ఐదారుసార్లు తిరగాల్సి వస్తోంది. ఒకప్పుడు భూ సమస్యల పరిష్కారానికి ఎమ్మార్వో ఆఫీసుకు వెళ్లే రైతు వేలు ఖర్చుపెట్టుకుని హైదరాబాద్ లోని సీసీఎల్ఎ ఆఫీసుకు రావాల్సి వస్తోంది. అయినా పని కావడం లేదు. ఒక లక్ష 60 వేలకుపై అప్లికేషన్లు.. ఐదుగురు అధికారులు సీసీఎల్ఎలో ఒక లక్ష 60 వేలకు పైగా అప్లికేషన్లు పెండింగ్ లో ఉన్నట్టు తెలుస్తోంది. వాటిని పరిశీలించి క్లియర్ చేయాల్సిన అధికారులు మాత్రం ఐదుగురే ఉన్నారు. ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లు, ముగ్గురు అప్లికేషన్లు తీసుకుని పరిశీలించే వారు. రోజుకు వందల కొద్ది ధరఖాస్తు వస్తున్నాయి. వచ్చిన రైతులకు కనీస వసతుల్లేవు అక్కడ. కూర్చోవడానికి కుర్చీల్లేవు. అక్కడే ఉన్న ఓ కాన్ఫరెన్స్ హాల్లో అందరిని తోసేస్తున్నారు. తాగడానికి కనీసం మంచీనీళ్లు కూడా లేవు. ఉదయం నుంచి వేచి ఉంటే సాయంత్రం ఐదింటికి గానీ కమిషనర్ నవీన్ మిట్టల్ ఆఫీసుకు రాడు. ఆయన రాగానే అందరిని కలిసి గంటసేపట్లో బ్యాగ్ సర్దుకొని వెళ్లిపోతాడు. వచ్చిన అప్లికేషన్లలో పరిష్కారమయ్యేది ఏ పదో పదిహేనో. అంతే మిగతావన్నీ మళ్లీ పెండింగే. ఇదే రోజూ సీసీఎల్ జరుగుతున్న తతంగం. జనం పత్రిక క్షేత్రస్థాయి పరిశీలనలో తేలిన కఠోర వాస్తవం ఇది.



# విజృంభిస్తున్న డెంగ్యూ, మలేరియా మొద్దు నిద్రలో జిహెచ్ఎంసి నివారణ చర్యలు తీసుకోవాలి

**- సికింద్రాబాద్ సిపిఐ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ డిమాండ్**

**తెలంగాణ వీణ/తార్నాక:** పడకేసిన పారిశుద్ధ్య పనులు, జిహెచ్ఎంసి నిర్లక్ష్యంతో నగరంలో చాప కింద నీరు లాగా డెంగ్యూ, మలేరియా విజృంభిస్తున్నాయని వీటిని అరికట్టడంలో జిహెచ్ఎంసి విఫలమైందని సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. రోగాలు వ్యాప్తి చెందకుండా వాటికి కారకులైన దోమల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ జోన్ ఎంటమాలజిస్ట్ దుర్గాప్రసాద్ ని కలిసి వినతి పత్రం అందజేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సికింద్రాబాద్ జోన్ పరిధిలో మురికివాడలు ఎక్కువగా ఉండడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయని దీంతో ప్రజలు డెంగ్యూ, మలేరియా రోగాల బారిన పడుతున్నారని దీంతోడు కలుషిత మంచినీటి సమస్యతో సికింద్రాబాద్ ప్రజలు చాలా ఇబ్బందులకు అనారోగ్యానికి గురవుతున్నారు. కావున రోగాలను అరికట్టుటకు చర్యలు తీసుకోవాలని ప్రజలకు పరిశుభ్రత పైన అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సికింద్రాబాద్ సహాయ కార్యదర్శి కొమురెల్లి బాబు, నాయకులు గౌరీ నాగరాజ్, శ్రీహరి, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

---


# ఉప్పల్ అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణవీణ/కాప్రా:** ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం డా. ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ లో రూ. 18 లక్ష ల నిధులతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తుకు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలన్ని దశల వారిగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ మాజీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, ఏఈ కీర్తి , బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# మహిళలను క్యాన్సర్ బారి నుండి రక్షించడమే లక్ష్యం






**- రామ్ దేవ్ రావు హాస్పిటల్ డాక్టర్ ఛాయాదేవి**

**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** సరైన అవగాహన లేకపోవడం వల్ల ఎంతో మంది మహిళలు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ బారిన పడుతున్నారని,రాబోయే రోజుల్లో మహిళలను గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి విముక్తులను చేయడమే రామ్ దేవ్ రావు హాస్పిటల్ లక్ష్యమని అన్నారు డాక్టర్ ఛాయాదేవి, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ దిశగా రాందేవ్ రావు హాస్పటల్ ముందంజలో ఉందని చెప్పొచ్చు, గత సంవత్సరం రాందేవ్ రావు హాస్పటల్లో డాక్టర్ ఛాయా దేవి అబ్స్ట్రిక్ అండ్ గైనకాలజీ (హెచ్ ఓ డి) చేతుల మీదగా, హెచ్ పి వి ఫ్రీ వాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభమై ఏడాది గడిచిందని. ఈ సంవత్సర కాలంలో సుమారు 15 వందల మంది, 9 నుంచి 14 సంవత్సరాల పిల్లలకు ఉచితంగా ఈ వ్యాక్సినేషన్ అందించడం జరిగిందని పేర్కొంటూ,అందులో భాగంగా శుక్రవారం ఉదయం రాందేవరావ్ హాస్పటల్లో భారీ ఎత్తున ఫ్రీ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కుముదిని దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు మరియు యాజమాన్యం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం మీరా రావు , రాందేవ్ రావు హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ , డాక్టర్ ఛాయాదేవి ,సి ఇ ఓ డాక్టర్ యోబు,నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్



అపర్ణ, వైస్ ప్రిన్సిపల్ సెలీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఛాయాదేవి మాట్లాడుతూ, సరైన అవగాహన లేకపోవడం వలన ఎంతో మంది మహిళలు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ బారిన పడుతున్నారని, రాబోతున్న కాలంలో మహిళలను గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి విముక్తులను చేయడమే మన లక్ష్యమని పేర్కొన్నారు,ఈ కార్యక్రమానికి ఎంతగానో సహకరిస్తున్నటువంటి హాస్పటల్ యాజమాన్యం విక్రం దేవ్, మీరా రావు, అపర్ణ, శ్రీ ప్రశాంత్ రావు లకు, ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ, సమాజంలో ఒక గొప్ప మార్పు కోసం ఎంతగానో కృషి చేస్తున్నటువంటి డాక్టర్ ఛాయాదేవి కి అభినందనలు తెలిపారు, అలాగే హాస్పిటల్ యాజమాన్యం యొక్క సహకారం ఎల్లప్పుడూ తమకు ఉండే విధంగా డాక్టర్ కమలాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కాలేజ్ లోని 50 మంది విద్యార్థినులకు ఫ్రీగా వ్యాక్సినేషన్ అందించడం జరిగింది. నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ అపర్ణ, వైస్ ప్రిన్సిపల్ సెలీనా ఈ సందర్భంగా తమ హర్షం వ్యక్తం చేశారు. ఇటువంటి గొప్ప సంస్థకు అనుసంధానంగా ఉన్న కుముదుని దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో వర్క్ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు, అలాగే ఫ్రీ వాక్సినేషన్ ద్వారా ఆడవారికి రాబోతున్న తరాలలో గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నుంచి కాపాడగలమని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి రాందేవ్ రావు హాస్పిటల్ యాజమాన్యానికి మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపర్డెంట్ మేరీ డేవిడ్, డ్యూటీ డాక్టర్స్ డాక్టర్ శృతి, డాక్టర్ ప్రిన్సి, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ అనూష, డాక్టర్ నవ్య, నర్సింగ్ ఇన్చార్జులు మరియు, అడ్మిన్ మేనేజర్లు కల్పన, రమ, శ్రవణ్ రెడ్డి, క్రాంతి కుమార్ ,భారతి, శ్రీనివాసరావు, సురేష్, రాజు ,రుద్ర, సుగుణరావు, నాగేంద్ర, రణదీప్, రవీంద్ర, లలిత, యాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

---

# రాధని హత్య చేసిన మావోయిస్టులు క్షమాపణ చెప్పాలి

**- టీఎస్పీ జేఏసి ప్రెసిడెంట్ వలిగొండ నరసింహా**



**తెలంగాణ వీణ/ఓయూ:** మావోయిస్టు పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన ప్రజాస్వామ్య మార్గంలో, జనజీవన స్రవంతిలో ప్రజా జీవితాన్ని గడపాలని సిద్ధమైనటువంటి, దళిత ఆడబిడ్డ రాధ ని హత్య చేసిన మావోయిస్టు పార్టీ బహిరంగ క్షమాపణలు చెప్పాలని మరియు ఈ సంఘటనపై పౌర హక్కుల సంఘం నాయకులు ,మేధావులు, వివిధ విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు,ప్రగతిశీల, దళిత,బహుజన సంఘాలు తక్షణమే స్పందించాలని ఉస్మానియా యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్, తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ ఫౌండర్ , దళిత్ రీసెర్చ్ స్కాలర్స్ అసోసియేషన్ కోఆర్డినేటర్ వలిగొండ నరసింహ పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు.

---

# కీసర గ్రామపంచాయితీని మున్సిపాల్టీలో విలీనం చేయొద్దు

**తెలంగాణవీణ/కీసర:** నగర శివారు గ్రామాలను మున్సిపాలిటీల్లో విలీనం చేయాలనే ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్ర నిరసన వ్యక్తమవుతోంది. మేడ్చల్ జిల్లా కీసరలోని గ్రామా లలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభల్లో ప్రజలు గ్రామ పంచాయితీలను మున్సి పాలిటీల్లో విలీనం చేయొద్దంటూ అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీలో ఉన్న గ్రామాలన్నీ విలీనం చేయడానికి అధికారులు గ్రామ ప్రజల సూచనలు తీసుకున్నారు. ఈ సందర్బంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ.. ఓ ఆర్ ఆర్ లోపల గ్రామాలన్ని జీహెచ్ఎంసీలో కలుపవద్దని మున్సిపాలిటీ, గ్రామపంచాయతీగా ఉండాలని గ్రామస్థులు తీర్మానం చేసిన వినతిపత్రం అధికారులకు అందజేశారు. ప్రజాభిప్రాయం సేకరణ ప్రకారమే మున్సిపాలిటీలో విలీనం చేయాలని, ప్రజాభిప్రాయ సేకరణ మేరకే అధికారులు నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ సభల్లో మున్సిపల్ వద్దు - గ్రామపంచాయతీ ముద్దు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించారు.



# డబుల్ బెడ్‌రూం పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు...



**తెలంగాణవీణ/మల్కాజిగిరి:** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేమ్ నరేందర్ రెడ్డి పేరుతో ఫోన్‌లో మాట్లాడి ప్రభుత్వ ఉద్యోగాలు , డబుల్ బెడ్రుమ్స్ఇప్పిస్తానని మోసాలకు పాల్పడుతున్న ముఠాను రాచకొండ పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు అనుగు సురేందర్ రెడ్డి తో పాటు మరో ఐదుగురు నిందితులను మల్కాజిగిరి, కీసర ఎస్వోటీ పోలీసులు అరెస్టు చేసి వారి వద్ధ నుంచి 98 నకిలీ రెండు పడక గదుల కేటాయింపు పత్రాలు, కీసర అర్ డి ఓ స్టాంప్ లు, రూ. 1లక్ష 97 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను రాచకొండ సీపీ సుధీర్ బాబు శుక్రవారం వెల్లడించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల పేరుతో రూ.1.29 కోట్లు కాజేశారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి సుమారు 108 మందిని మభ్య కోట్లు దండుకున్నారు. కేసులో కుషాయిగూడకు చెందిన సురేందర్‌రెడ్డి ప్రధాన సూత్రదారీగా ఉన్నట్లు సీపీ సుధీర్‌బాబు తెలిపారు. ముఠాలోని అనుగు హర్షిని రెడ్డి ఆర్డీఓ అంటూ రెండు పడక గదుల ఇళ్లు కేటాయిస్తానని పలువురిని నమ్మించింది. ఇదే తరహాలో పలువురి వద్ద డబ్బులు వసూలు చేశారు. కొందరికి డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించినట్లు నకిలీ పత్రాలను తయారు చేశారు. ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డితో తనకు సన్నిహితుడనీ చెబు తూ ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని సురేందర్‌రెడ్డి పలువురిని నమ్మించి కోట్లు దండుకు న్నారని తెలిపారు. నిందితుల్లో ఇద్దరు మహిళలు కూడా ఉండడం గమనార్హం.



తెలంగాణ వీణ
జనరల్
శనివారం 24 ఆగస్టు 2024

# బహుజన విద్యార్థి, యువత జాక్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ మల్కగళ్ల యస్వంత్



**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా మల్కగళ్ల యస్వంత్‌ని సిద్దిపేట జిల్లా బహుజన విద్యార్థి, యువత జాక్(బిఎస్‌వైజెఎసి) కన్వీనర్‌గా రాష్ట్ర కో-కన్వీనర్ పవన్ కళ్యాణ్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల చదువుల విషయంలో ,స్కాలర్షిప్ విషయంలో, ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే(బిఎస్‌వైజెఎసి) ముందుండి పోరాడుతుంది అన్నారు.

# పసుపుతో అమ్మవారి అద్భుత రూపం

**- భక్తితో చిత్రించిన రామకోటి రామరాజు**



**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా లక్ష్మీదేవి అమ్మ వారి చిత్రాన్ని పసుపు ఉపయోగించి అద్భుతంగా చిత్రాన్ని రూపొందించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి. రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మ వారికి పసుపు అంటే చాలా ఇష్టం. అందుకే పసుపును మాత్రమే ఉపయోగించి అమ్మవారి చిత్రాన్ని చిత్రించానన్నారు. అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అన్నారు.

# పాములపర్తిలో పిచ్చి కుక్కల స్వైర విహారం









**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా మార్కుక్ మండల్ పాములపర్తి గ్రామంలో గత రెండు మూడు రోజుల నుండి కొన్ని పిచ్చి కుక్కలు తిరుగుతు గ్రామస్తులను కారుస్తున్నాయి.. ఈ రోజు ఉదయం నుండి చిన్న పిల్లలను ,పెద్దలను ఐదుగురిని కరిచాయి. వెంటనే బాధితులు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. ఇలా చిన్న పిల్లను, ముసలి వాళ్ళు కరుస్తుండడం తో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి పిచ్చి కుక్కలను కాపాడాలని కోరుతున్నారు.

# నిర్భయంగా ఫిర్యాదు చేయండి: రాచకొండ సిపి సుధీర్ బాబు

**- 15 రోజుల్లో 122 మంది పోకిరీలను పట్టుకున్న రాచకొండ షీ టీమ్స్**




**తెలంగాణవీణ/మల్కాజిగిరి:** బాలికలను, మహిళలను వేధిస్తే వదిలిపెట్టే ప్రసక్తే లేదని, నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. మహిళలను వేధించే పోకిరీలను రాచకొండ షీ టీమ్స్ బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీలో తిరుగుతూ బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్ల వద్ద డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని, బాలికలను, మహిళలను వెంబడించి,వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ వారిని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారని సీపీ తెలిపారు. రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు శుక్రవారం రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. కమిషనరేట్ పరిధిలో మహిళలను, యువతులను వేదింపులకు గురిచేస్తున్న 122 (మేజర్స్-73,మైనర్స్-49) మందినిషీ టీమ్స్ పట్టుకున్నారు. వారికి ఎల్‌బి నగర్ సీపీ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలర్స్ తో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ నెల తేదీ 1 నుండి 15 వరకు 169 పిర్యాదులు అందినాయని, రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ టి. ఉషా విశ్వనాథ్గా తెలిపారు. ఫిర్యాదుల పై విచారణ చేపట్టి దర్యాప్తు పూర్తి చేశామన్నారు. అందిన ఫిర్యాదులలో,ఫోన్ల ద్వారా వేదించినవి -24 , సోషల్ మీడియా యాప్ ద్వార - 37, నేరుగా వేదించినవి -108 వచ్చాయనీ వాటిలో క్రిమినల్ కేసులు-13 , పెట్టి కేసులు- 52 , మరియు 68 మందికి కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. **ప్రేమ పేరుతో యువతిని వేదిస్తున్న బంధువు అరెస్టు:** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉండే యువతి తన బంధువుల వివాహనికి వెళ్లినపుడు, అక్కడ ఆమెకు దూరపు బంధువు అయిన వ్యక్తి ఆమె తో పరిచయం ఏర్పడడంతో స్నేహపూర్వకంగా మాట్లాడింది. కొంత కాలం తర్వాత అతను ప్రేమిస్తున్నానంటూ, అతనిని ప్రేమించాలని వేధించడం ప్రారంభించాడు. యువతి తనకి ఇష్టం లేదు అని చెప్పినా వినకుండా, తనను ప్రేమించాలని, పెళ్లి చేసుకోవాలని బెదిరించడంతో ఆమె షీ టీమ్ వనస్థలిపురం ను సంప్రదించగా, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి నేరస్తున్ని అరెస్టు చేసి జైలుకు పంపిచినట్లు తెలిపారు. **మైనర్ బాలికను ప్రేమించమని వెంట పడి వేదిస్తున్న వ్యక్తి అరెస్టు :** మేడిపల్లి లో నివాసం ఉండే మైనర్ బాలిక ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతుంది. ఆమెను గత కొంత కాలంగా ప్రేమించమంటూ వెంబడిస్తూ ప్రతిరోజూ ఫోన్ చేస్తూ వేదించేవాడు. ఎంత చెప్పిన వినకపోవడంతో , బాలిక ఇట్టి విషయాన్ని తన తండ్రికి తెలపడంతో , అతను షీ టీమ్ మల్కాజ్ గిరి ని సంప్రదించగా నిందితున్ని అదుపులోకి తీసుకొని మేడిపల్లి పోలీసు స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి నేరస్తున్ని అరెస్టు చేశారు. **ఫోటోలు వీడియోస్ సోషల్ మీడియాలో పంపుతానంటూ బెదిరిస్తున్న వ్యక్తి అరెస్టు :** నాగోల్ లో నివాసం ఉండే యువతికి, నిందితుడు తనకు 50 వేల రూపాయలు ఇవ్వమని వాట్సాప్ మెసేజ్ పంపినాడు. ఒకవేళ డబ్బులు ఇవ్వకపోతే, అతని రూమ్ కి రమ్మని లేనిచో ఆమె ఫోటోలను వీడియోస్ ను సోషల్ మీడియా లో పంపుతానంటూ బెదిరించాడు . ఇట్టి విషయంపై బాదితురాలు షీ టీం ఎల్బీనగర్ సంప్రదించగా నాగోల్ పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగింది. **బాల్య వివాహం నిలుపుదల :** మీర్‌పేట్ - నందనవనం కాలనీలో బాల్య వివాహం జరుగుతుందని సమాచారం అందడంతో షీ టీం వనస్థలిపురం వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని విచారించగా మైనర్ బాలిక (17సంవత్సరాలు) కు ఆమె కుటుంబ సభ్యులు 24 సంవత్సరాల వ్యక్తితో వివాహం జరిపిస్తున్నారనే విషయం తెలుసుకొని బాల్య వివాహం చట్టరీత్యా నేరం అని వారికి అవగాహన కల్పించి, బాల్య వివాహాన్ని అడ్డుకొని, మైనర్ బాలికకు బాల్య వివాహం నుంచి విముక్తి కల్పించారు. **అవగాహన కార్యక్రమాలు :** ఈ నెల తేదీ1 నుండి 15 వరకు షీ టీమ్స్ రాచకొండ మొత్తం 55 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 9335 మందికి మహిళా చట్టాలు, వారి యొక్క హక్కులు, నేరాలు మరియు జాగ్రత్తల గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగింది. మెట్రో-రైల్ డెకాయ్ఆపరేషన్స్ బీ రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్సు నిర్వహించి, మహిళా కంపార్ట్మెంట్‌లోకి వెళ్ళి ప్రయాణిస్తున్న (07 ) మందిపురుషులను పట్టుకుని మెట్రో స్టేషన్ అదికారుల ద్వారా ఫైన్ వేయించడం జరిగింది. **డెకాయ్ ఆపరేషన్స్:** షీ టీమ్స్ రాచకొండ తమ పరిది ఏరియాలలో డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి రోడ్డు మీద వెళ్ళుతున్న మహిళలను, ఆడపిల్లలనువేదిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న 116 మంది పోకిరీలను అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆడవారికి ఎదురయ్యే భౌతిక పరమైన మరియు సామాజిక మాద్యమాల ద్వారా జరిగే దాడులు, లైంగిక వేదింపులు, ప్రయాణ సమయాల్లో వేదింపులు వంటి ఇబ్బందుల నుంచి రక్షించేందుకు రాచకొండ షీ టీమ్పోలీసులు ఇరవై నాలుగు గంటలూ అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. పురుషులు, సాటి ఆడవారి పట్ల బాధ్యతగా, మర్యాదగా నడుచుకోవాలని, వారికి అండగా నిలవాలని, పలు రకాల అవసరాలతో ఇంటి నుంచి బయటకు వచ్చే స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకూడదన్నారు. స్త్రీలను గౌరవించడం తమ వ్యక్తిత్వంలో భాగం కావాలని, ఆడవారిని ఇబ్బందులు పెట్టే వారిని ఉపేక్షించేది లేదని, అటువంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలు వేదింపులకు గురి అయినప్పుడు వెంటనే షీటీం రాచకొండ వాట్సఫ్ నెంబరు 8712662111 ద్వారా లేదా ఆయా ప్రాంత షీటీమ్అధికారుల నంబర్లు బొనగిరి ఏరియా - 8712662598,చౌటుప్పల్ ఏరియా - 8712662599,ఇబ్రహింపట్నం -8712662600, కుషాయిగూడ -8712662601, ఎల్బీనగర్ -8712662602, మల్కాజిగిరి -8712662 603, వనస్థలిపురం -8712662 604 లకు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు. విమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ ఉషా విశ్వనాథ్, ఏసిపి వెంకటేశం, అడ్మిన్ ఎస్ఐ రాజు మరియు షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.


# శ్రావణ మాసం మూడవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం...

**- కాసులపేరు లోటస్ పువ్వులతో అలంకరణ..**





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** శ్రావణ మాసం మూడవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పూజలు భక్తి శ్రద్ధలతో ఇంటింటా మహిళలు జరుపుకున్నారు. యాదగిరిగుట్ట లోని, బీసీ కాలనీ మహిళలు. ఉపవాస దీక్ష చేపట్టి శ్రీ వరలక్ష్మీ దేవి మండపాన్ని లోటస్ పువ్వులు, రకరకాల పువ్వులతో అలంకరణ చేసి, నైవేద్యాలు ప్రసాదాలు వరలక్ష్మీ దేవి కి సమర్పించారు. వ్రతంలో చారుమతి కథను వివరించుకున్నారు. పాటలు పాడుతూ తమకు అష్ట ఐశ్వర్యాలు సౌభాగ్యాలనుపిల్లపాపలు ఆయురారోగ్యాలుఇమ్మనిలక్ష్మీదేవినీవేడుకున్నారు. ముతాయిదువులకు వాయినాలు ఇచ్చికున్నారు.



# నాబర్డ్ ఎన్ఏఎఫ్ఎస్ సిఓబి సమావేశంలో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు

**తెలంగాణ వీణ/హనుమకొండ,ఆగస్టు 23 :** ముంబై నాబార్డ్ (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్) ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర సహకార బ్యాం కుల జాతీయ సమాఖ్య (ఎన్ ఏ ఎఫ్ ఎస్ సిఓబి) వారి ఆధ్వ ర్యంలో స్వల్పకాలిక సహకార క్రెడిట్ విధానాలపై (ఎస్ టి సి సి ఎస్) నాబార్డ్ చైర్మన్ షాజీ కెవి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ శ్రీ మార్నేని రవీందర్ రావు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో టెస్కాబ్ డైరెక్టర్లు కొండూరు రవీందర్ రావు, చిట్టి దేవేం దర్ రెడ్డి, భోజా రెడ్డి, కుంభం శ్రీనివాస్ రెడ్డి, టెస్కాబ్ సిజిఎం జ్యోతి, మెదక్ డిసిసిబి సీఈఓ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.



6 9 TV తెలుగు
తెలంగాణ వీణ
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL





## కేఎల్ రాహుల్ రిటైర్మెంట్‌కు సిద్ధమయ్యాడా?



టీమ్ ఇండియాలో స్టార్ ప్లేయర్గా కొనసాగుతూ ఉన్నాడు కేఎల్ రాహుల్. వికెట్ కీపర్ గా స్పెషలిస్ట్ బ్యాట్స్మెన్ గా సేవలు అందిస్తూ ఉన్నాడు అన్న విషయం తెలిసిందే. రిషబ్ పంత్ రోడ్డు ప్రమాదం బారిన పడి జట్టుకు దూరమైనప్పటినుంచి కూడా రాహుల్ ఇక వికెట్ కీపింగ్ బాధ్యతలు అందుకొని ఎంతో సమర్థవంతంగా ఇక ఆ బాధ్యతలను నిర్వర్తిస్తున్నాడు. అయితే గత కొంతకాలం నుంచి మాత్రం అతను ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడటంతో.. ఇక అతని స్థానంలో మరొకరిని జట్టులోకి తీసుకోవడం చేస్తూ వస్తున్నారు సెలెక్టర్లు. అదే సమయంలో రోహిత్ శర్మ తర్వాత కేఎల్ రాహుల్ ఫ్యూచర్ కెప్టెన్ అవుతాడు అని అందరూ అనుకున్నప్పటికీ.. ఊహించని రీతిలో అతనికి చేదు అనుభవాలు ఎదురవుతూ వస్తున్నాయి. ఇక కెప్టెన్ అవడం కాదు కనీసం జట్టులో చోటు దక్కుతుందా లేదా అనే పరిస్థితులు ప్రస్తుతం కనిపిస్తూ ఉన్నాయి అని చెప్పాలి. అయితే సెలక్టర్లు అతనిపై నమ్మకం ఉంచి జట్టులో చోటు కల్పించినప్పటికీ.. అతను మాత్రం ఇక వరుసగా విఫలం అవుతూ చివరికి జట్టులో స్థానం కోల్పోతూనే ఉన్నాడు. ఇటీవల కేఎల్ రాహుల్ సోషల్ మీడియాలో పెట్టిన ఒక పోస్ట్ కాస్త అభిమానులను ఆందోళనకు గురిచేస్తుంది అని చెప్పాలి. ఏకంగా కేఎల్ రాహుల్ ఇంత తక్కువ వయస్సులోనే రిటైర్మెంట్కు సిద్ధమయ్యాడా అంటూ అందరూ చర్చించుకుంటున్నారు అని చెప్పాలి. కోహ్లీ, రోహిత్ తర్వాత ఆ లెవెల్ లో కి వెళ్లిన ఆటగాడిగా గుర్తింపును సంపాదించుకున్న కేఎల్ రాహుల్ మొన్నటికి మొన్న జరిగిన శ్రీలంకతో వన్డే సిరీస్ లో కూడా విఫలమయ్యాడు. దీంతో త్వరలో బంగ్లాదేశ్ లో జరగబోయే సిరీస్ లో అతను ఆడతాడా లేదా అనే విషయంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయ్. ఇలాంటి సమయంలో ఇక కేఎల్ రాహుల్ ఇంస్టాగ్రామ్ లో పెట్టిన ఒక పోస్ట్ అందరిని ఆలోచింపచేస్తుంది. నిరాశతో కేఎల్ రాహుల్ రిటైర్మెంట్ ఆలోచన ఏమైనా చేశాడా ఏంటి అని అభిమానులు ఆందోళన చెందుతూ ఉన్నారు. ఏం జరగబోతుందో చూడాలి.

## సారథిగా జస్ప్రీత్ బుమ్రా పనికిరాడు: దినేశ్ కార్తీక్

టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా సారథిగా పనికిరాడని మాజీ వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్ అన్నాడు. బుమ్రాను కెప్టెన్ చేయాలనే ఆలోచనే సరికాదని అభిప్రాయపడ్డాడు. బుమ్రా నాయకత్వ బాధ్యతలు చేపడితే అతని బౌలింగ్‌పై ప్రభావం చూపుతుందన్నాడు. టీమిండియా టీ20 ప్రపంచకప్ 2024 గెలవడంలో జస్ప్రీత్ బుమ్రా కీలక పాత్ర పోషించాడు. ప్రస్తుతం వరల్డ్ బెస్ట్ పేసర్‌గా బుమ్రా విమర్శకుల ప్రశంసలు అందుకుంటున్నాడు. వైవిధ్యమైన బౌలింగ్‌తో బ్యాటర్లను ముప్పుతిప్పలు పెడుతూ.. భారత విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో బుమ్రా.. సారథ్య బాధ్యతలు చేపట్టడంపై ఆసక్తికనబర్చాడు. పేస్ బౌలర్లకు కెప్టెన్‌గా అవకాశాలు రావడం లేదని కూడా అసంతృప్తి వ్యక్తం చేశాడు. కపిల్ దేవ్, ఇమ్రాన్ ఖాన్‌లతో పాటు ప్యాట్ కమిన్స్ కెప్టెన్లుగా సక్సెస్ అయ్యారని, ప్రపంచకప్ టైటిళ్లను కూడా గెలిచారని బుమ్రా ఉదాహరణగా చెప్పుకొచ్చాడు. భవిష్యత్తులో టీమిండియా సారథ్య బాధ్యతలు చేపట్టేందుకు సుముఖంగా ఉన్నట్లు పరోక్షంగా వెల్లడించాడు. అయితే బుమ్రా వ్యాఖ్యలతో సోషల్ మీడియా వేదికగా కొత్త చర్చకు తెరలేసింది. కొందరు కెప్టెన్సీకి బుమ్రా సరైనోడే అంటే.. మరికొందరు మాత్రం అతను పనికిరాడని కామెంట్ చేస్తున్నారు. కెప్టెన్సీ అతని బౌలింగ్‌పై ప్రభావం చూపుతుందని హెచ్చరిస్తున్నారు. తాజాగా దినేశ్ కార్తీక్ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. బుమ్రాను కోహినూర్ వజ్రంతో పోల్చిన దినేశ్ కార్తీక్.. కెప్టెన్సీకి మాత్రం అతను పనికిరాడని స్పష్టం చేశాడు. 'జస్ప్రీత్ బుమ్రా ఫాస్ట్ బౌలర్. ప్రస్తుతం ఉన్న షెడ్యూల్ ప్రకారం అన్ని ఫార్మాట్లలో ఆడటం చాలా కష్టం. ముఖ్యంగా పేసర్లకు వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ అత్యంత కీలకం. ఎప్పటికప్పుడు అతని పరిస్థితిపై సమీక్షిస్తూ ఉండాలి. ఇలాంటి బౌలర్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. కీలకమైన మ్యాచ్‌ల్లోనే అతన్ని బరిలోకి దించాలి. కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తే అతనిపై మరింత ఒత్తిడి పెరుగుతోంది.'అని దినేశ్ కార్తీక్ అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం జస్ప్రీత్ బుమ్రా రెస్ట్ తీసుకుంటున్నాడు. టీ20 ప్రపంచకప్ విజయానంతరం ఇంటికే పరిమితమైన బుమ్రా.. బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్‌కు కూడా దూరం కానున్నాడు. సొంతగడ్డపై


న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌తో బుమ్రా మళ్లీ రీఎంట్రీ ఇచ్చే ఛాన్స్ ఉంది.


## లెగ్ స్పిన్నర్ ప్రియా మిశ్రా మాయాజాలం

### - ఆస్ట్రేలియా 212లకు ఆలౌట్



ఆఫ్ స్పిన్నర్ మిన్ను మణి, లెగ్ స్పిన్నర్ ప్రియా మిశ్రా మాయాజాలానికి ఆస్ట్రేలియా 'ఎ' జట్టు బ్యాటర్లు నిలబడలేకపోయారు. భారత 'ఎ' మహిళల జట్టుతో గురువారం మొదలైన ఏకైక అనధికారిక టెస్టులో ఆస్ట్రేలియా 'ఎ' తొలి ఇన్నింగ్స్‌లో 65.5 ఓవర్లలో 212 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ మిన్ను మణి 54 పరుగులిచ్చి 5 వికెట్లు... ప్రియా మిశ్రా 58 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టారు. మరో వికెట్ ఎడంచేతి వాటం స్పిన్నర్ మన్నత్ కశ్యప్ దక్కించుకుంది. ఆసీస్ 'ఎ' జట్టులో ఓపెనర్ జార్జియా వోల్ (71బీ 12 ఫోర్లు) టాప్ స్కోరర్‌గా నిలిచింది. మైట్లాన్ బ్రౌన్ (30బీ 2 ఫోర్లు), గ్రేస్ పార్సన్స్ (35బీ 3 ఫోర్లు) రాణించారు. అనంతరం బరిలోకి దిగిన భారత్.. ఆసీస్ కంటే ఘోరంగా 184 పరుగులకే చాపచుట్టేసింది. భారత ఇన్నింగ్స్‌లో శ్వేత సెహ్రావత్ (40బీ 3 ఫోర్లు), తేజల్ హసాబ్నిస్ (32బీ 2 ఫోర్లు) టాప్ స్కోరర్లుగా నిలిచారు. కేట్ పీటర్సన్ ఐదు వికెట్లు తీసి భారత్‌ను దెబ్బకొట్టింది. ప్రస్తుతం ఆసీస్–ఏ 28 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతుంది.

## చరిత్ర సృష్టించిన నీరజ్ చోప్రా..



భారత స్టార్ జావెలియన్ త్రోయర్, గోల్డెన్ భాయ్ నీరజ్ చోప్రా చరిత్ర సృష్టించాడు. అత్యధిక బ్రాండ్ వాల్యూ కలిగిన తొలి భారత నాన్ క్రికెటర్‌గా నిలిచాడు. టోక్యో ఒలింపిక్స్ 2020లో బంగారు పతకం సాధించి అందరి దృష్టిని ఆకర్షించిన నీరజ్ చోప్రా.. ఇటీవల ముగిసిన పారిస్ ఒలింపిక్స్ 2024లో రజత పతకం సాధించాడు. దాంతో నీరజ్ చోప్రా బ్రాండ్ వాల్యూ అమాంతం పెరిగింది. భారత్‌లో క్రికెటర్ల తర్వాత అత్యంత ఆదరణ కలిగిన క్రీడాకారుడిగా కూడా నీరజ్ చోప్రా తెలిపాడు. ఓ బిజినెస్ వెబ్‌సైట్ లెక్కల ప్రకారం నీరజ్ చోప్రా బ్రాండ్ వాల్యూ 330 కోట్లు. పారిస్ ఒలింపిక్స్ తర్వాత నీరజ్ చోప్రా బ్రాండ్ వాల్యూ రూ.87 కోట్లు పెరగడం విశేషం. ఈ క్రమంలో అతను టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాను అధిగమి ంచాడు. పారిస్ ఒలింపిక్స్‌లో రెండు కాంస్య పతకాలు సాధించిన మను భాకర్.. బ్రాండ్ వాల్యూ కూడా బాగానే పెరిగింది. ఇప్పటికే ఆమెను 40 సంస్థలు తమ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకునేందుకు అప్రోచ్ అయినట్లు తెలుస్తోంది. ఒలింపిక్స్ ముందు ఒక ఎండార్స్ మెంట్‌కు ఏడాదికి రూ. 25 లక్షలు తీసుకునే మను భాకర్.. ప్రస్తుతం రూ. 1.5 కోట్లు తీసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం భారత్‌లో అత్యధిక బ్రాండ్ వాల్యూ కలిగిన క్రీడాకారుడిగా టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కొనసాగుతున్నాడు. ప్రస్తుతం అతని బ్రాండ్ వాల్యూ 227.9 మిలియన్ డాలర్లుగా ఉంది. కోహ్లీ తర్వాత మహేంద్ర సింగ్ ధోనీ 95.8 మిలియన్ డాలర్లు, సచిన్ టెండూల్కర్ 91.3 మిలియన్ డాలర్లు, రోహిత్ శర్మ రూ. 41 మిలియన్ డాలర్లు తర్వాతి స్థానంలో ఉన్నారు. లుసానె డైమండ్ లీగ్ 2024లో నీరజ్ చోప్రా సత్తా చాటాడు. ఈటెను 89.49 మీటర్లు విసిరి రెండో స్థానంలో నిలి చాడు. ఈ సీజన్‌లో నీరజ్ చోప్రాకు ఇదే అత్యుత్తమ ప్రదర్శన. అయితే ఈ టోర్నీ లోనూ అతని 90 మీటర్ల కల నెరవేరలేదు. గ్రెనెడా జావెలిన్ త్రోయర్ అండర్సన్ పీటర్స్ 90.61 మీటర్లతో అగ్రస్థానంలో నిలిచి స్వర్ణం సాధించాడు. జర్మన్ ప్లేయర్ వెబర్ జులియన్ 87.08 మీటర్లతో మూడో స్థానాన్ని పొందాడు. పారిస్ ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్, పాకిస్థాన్ జావెలిన్ త్రోయర్ అర్షద్ నదీమ్ ఈ టోర్నీకి దూరంగా ఉన్నాడు. గాయం కారణంగానే అతను బరిలోకి దిగలేదని తెలుస్తోంది.

## నేను బాగానే ఉన్నా.. టీమిండియాలోకి మళ్లీ వస్తా!

'ఉమ్రాన్ మాలిక్' గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తరపున ఆడుతూ ఫాస్టెస్ట్ బంతిని విసిరిన ఈ 'కశ్మీర్ ఎక్స్‌ప్రెస్' అందరి దృష్టిని ఆకర్షించాడు. 157 కిమీ వేగంతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన బంతిని ఉమ్రాన్ సంధించాడు. ఐపీఎల్ ప్రదర్శనతో 2022లో భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడు. 10 వన్డేలు, 8 టీ20లు ఆడిన అతడు గాయాలతో జట్టుకు దూరమయ్యాడు. గాయాల నుంచి కోలుకొని మ్యాచ్‌లకు సిద్ధమయ్యాడు. ఈలోగా డెంగీ బారినపడ్డాడు. డెంగీ నుంచి కూడా కోలుకొని ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. సెప్టెంబర్ 5 నుంచి దులీప్ ట్రోఫీ ప్రారంభం కానుంది. రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వంలోని టీమ్ సీలో ఉమ్రాన్ మాలిక్ ఆడనున్నాడు. దులీప్ ట్రోఫీకి సిద్ధమవుతున్న ఉమ్రాన్ తాజాగా మాట్లాడుతూ%ూ% 'నేను ఇప్పుడు బాగున్నాను. గాయాలు, డెంగీ నుంచి పూర్తిగా కోలుకున్నా. దులీప్ ట్రోఫీపై దృష్టిపెట్టా. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ప్రాక్టీస్ చేస్తున్నా. తప్పకుండా భారత జట్టులోకి మళ్లీ వస్తా. అందుకు ఈ సీజన్‌ను వినియోగించుకుంటా. దులీప్ ట్రోఫీ మా జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించేందుకు సిద్ధమవుతున్నా' అని చెప్పాడు.



## ఆర్‌సీబీ కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ!



ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలం కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) సిద్ధమవుతోంది. ఇప్పటికే రిటైన్ చేసుకునే ఆటగాళ్లపై ఓ అవగాహనకు వచ్చిన ఆర్‌సీబీ.. మెగా వేలంలో అనుసరించాల్సిన ప్రణాళికలను సిద్ధం చేసుకుంటోంది. ఆర్‌సీబీ హెడ్ కోచ్ ఆండీ ఫ్లవర్ నేతృత్వంలోని ఆర్‌సీబీ.. అప్‌కమింగ్ సీజన్ కోసం అన్ని విధాల సమాయత్తమవుతోంది. మరోవైపు బీసీసీఐ కూడా మెగా వేలం నిర్వహించడంపై ఫోకస్ పెట్టింది. రిటెన్షన్ పాలసీని రూపొందించే పనిలో నిమగ్నమైన బీసీసీఐ.. ఇప్పటికే 10 ఫ్రాంచైజీల సలహాలు, సూచనలను స్వీకరించింది. ఈ ఏడాది డిసెంబర్‌లో మెగా వేలం జరిగే అవకాశం ఉంది. మెగా వేలం రూల్స్ ప్రకారం గరిష్ఠంగా నాలుగు నుంచి ఐదు గురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకునే ఛాన్స్ ఉంది. అయితే మెగా వేలానికి ముందు ఆర్‌సీబీకి కొత్త కెప్టెన్‌ను ఎంచుకునే పరిస్థితి ఏర్పడింది. విరాట్ కోహ్లీ తర్వాత ఆర్‌సీబీ సారథ్య బాధ్యతలు చేపట్టిన ఫాఫ్ డుప్లెసిస్‌ను మళ్లీ రిటైన్ చేసుకునే అవకాశం లేదు. మరో మూడేళ్ల వరకు మెగా వేలం జరగదు. ఈ పరిస్థితుల్లో 40 ఏళ్ల వయసున్న ఫాఫ్ డుప్లెసిస్‌ను రిటైన్ చేసుకొని ఆర్‌సీబీ రిస్క్ చేయలేదు. ఒకవేళ రిటైన్ చేసుకున్న అతన్ని కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించే అవకాశాలు ఉన్నాయి. వేలంలో ఓ భారత స్టార్ ప్లేయర్‌ను కొనుగోలు చేసి అతన్ని సారథిగా ఎంపిక చేయాలనేది ఆర్‌సీబీ ఆలోచనగా తెలుస్తోంది.

GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024






# మోస్ట్ పాపులర్ నటుడిగా ప్రభాస్

**- మీడియా సంస్థ ఆర్మాక్స్ వెల్లడి**



ప్రస్తుతం ప్రభాస్ పేరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ స్టార్ హీరో మరో ఘనత దక్కించుకున్నారు. ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ విడుదల చేసిన మోస్ట్ పాపులర్ హీరోల జాబితాలో మరోసారి టాప్‌లో నిలిచారు. తాజాగా ఆర్మాక్స్ జులై నెలకు సంబంధించి దేశవ్యాప్తంగా మోస్ట్ పాపులర్ స్టార్‌ల జాబితాను విడుదల చేసింది. ఇందులో ప్రభాస్ అగ్రస్థానంలో నిలిచారు. మే, జూన్ నెలల్లో టాప్ వన్‌లో ఉన్న ప్రభాస్.. జులైలోనూ అదే స్థానంలో ఉన్నారు. కల్కి విడుదల నేపథ్యంలో గత రెండు నెలలుగా ప్రభాస్ పేరు ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి వచ్చిన సందర్భంగా పలు వీడియోలు ఎక్స్‌లో సందడిగా మారాయి. ఈ నేపథ్యంలో మూడోసారి కూడా ప్రభాస్ టాప్ వన్‌లోనే ఉన్నారు. ఆర్మాక్స్ జులై జాబితాలో విజయ్ రెండులో, షారుక్ ఖాన్ మూడో స్థానంలో ఉన్నారు. ప్రభాస్ –నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వచ్చిన 'కల్కి' తాజాగా ఓటీటీ ప్రేక్షకుల ముందుకువచ్చింది. అమెజాన్ ప్రైమ్ వేదికగా ప్రసారమవుతోంది.

# ప్రభాస్‌పై అర్షద్ వార్సీ వ్యాఖ్యలు



**- చర్యలు తీసుకోవాలంటూ మంచు విష్ణు లేఖ**

కల్కి 2898 ఏడీ' సినిమాలో ప్రభాస్ పాత్ర గురించి తక్కువ చేస్తూ బాలీవుడ్ నటుడు అర్షద్ వార్సీ మాట్లాడిన తీరుపై ఇప్పటికే పలువురు సినీ ప్రముఖులు స్పందించి ఖండించారు. తాజాగా మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ మా అధ్యక్షుడు మంచు విష్ణు ఈ విషయంలో మూవీ అండ్ టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ కు లేఖ రాశారు. 'కల్కి 2898 పై తన అభిప్రాయాన్ని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అర్షద్ వార్సీ పంచుకున్నారు. అయితే ఈ క్రమంలో ఆయన ప్రభాస్ పాత్ర గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అవి టాలీవుడ్ నటుడు, అభిమానుల మనోభావాల్ని దెబ్బతీసేలా ఉన్నాయని అధ్యక్షురాలు పూనమ్ ధిల్లాన్‌కు రాసిన లేఖలో మంచు విష్ణు పేర్కొన్నారు. 'ప్రతి వ్యక్తికి వారి అభిప్రాయాలను వ్యక్తపరిచే హక్కు ఉంది. దాన్ని మేమూ గౌరవిస్తున్నాం. కానీ, అర్షద్ వ్యాఖ్యలు ప్రభాస్‌ను తక్కువ చేసేలా ఉన్నందుకు బాధపడుతున్నాం. సోషల్ మీడియా ఇలాంటి విషయాలు త్వరగా వైరల్ అవుతాయి. ఆ విషయాన్ని అందరూ గమనించాలి. మాటకు చాలా శక్తి ఉంటుంది. అది ఇద్దరి మధ్య బంధాలను బలపరచగలదు, గొడవలూ సృష్టించగలదు. అర్షద్ కామెంట్స్ నెగెటివిటీని తీసుకొచ్చేలా ఉన్నాయి. నటీనటుల మధ్య ఐక్యత, గౌరవం కోసం ఎప్పుడూ ముందుండే లసోసియేషన్ అర్షద్ వ్యాఖ్యలపై స్పందిస్తుందని నమ్ముతున్నాం. మీ మద్దతు కోసం ఎదురుచూస్తున్నాం. భవిష్యత్తులో ఇలాంటి కామెంట్స్ చేయకుండా ఆయనకు సూచనలు చేస్తారని ఆశిస్తున్నాం. ప్రాంతాలతో, భాషతో సంబంధం లేకుండా నటీనటులంతా గౌరవంగా ఉండాలని కోరుతున్నాం. మనమంతా ఒకే కుటుంబంలో భాగమని అందరూ గుర్తుంచుకోవాలి. ఈ ఐక్యతను కాపాడుకుందాం అని తన లేఖలో మంచు విష్ణు అన్నారు.




# క్లైమాక్స్ చిత్రీకరణలో పుష్ప-2

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ నటిస్తున్న ప్రాంచైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సినిమా అప్‌డేట్ గురించి ఎదురుచూస్తున్న అభిమానులు, మూవీ లవర్స్ కోసం ఆసక్తికర వార్త ఒకటి ఫిలింనగర్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం పుష్ప ది రూల్ క్లైమాక్స్ ను హైదరాబాద్‌లో చిత్రీకరిస్తున్నారు. అంతేకాదు మేకర్స్ స్పెషల్ సాంగ్ షూట్ చేయడానికి రెడీ అవుతుండగా.. క్లైమాక్స్ షూట్‌తో అగ్రభాగం షూట్ పూర్తి కానుందట. చివరి షెడ్యూల్‌లో స్పెషల్ సాంగ్‌ను చిత్రీకరించనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ÷–లకైమాక్స్ పూర్తయిన తర్వాత సాంగ్ షూట్‌పై నిర్ణయం తీసుకోబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. మూవీని డిసెంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. రిలీజ్ అప్‌డేట్ పోస్టర్‌లో బన్నీ పుష్పరాజ్‌గా కత్తి పట్టుకుని ఊరమాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాడు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తు?ండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు

# 'ఇంద్ర' మూవీ టీంను సత్కరించిన మెగాస్టార్ చిరంజీవి

మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు కానుకగా అతడు నటించిన ఆల్ టైం బ్లాక్ బస్టర్ ఇంద్ర సినిమాను రీ రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. ఇక ఇంద్ర సినిమా రీ రిలీజ్ అవ్వడంతో మెగాస్టార్ ఫ్యాన్స్ థియేటర్‌లలో పండగా చేసుకున్నారు. కొన్ని రోజులుగా మూతపడిన సింగిల్ స్క్రీన్ థియేటర్‌లన్ని ఇంద్ర ఎఫెక్ట్‌తో తెరచు కున్నాయి. అయితే ఈ సినిమా ఇంతటి ఘనవిజయం సాధించడంతో పాటు 22 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి ఇంద్ర టీంను ఇంటికి ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించాడు. ఈ విషయాన్ని మెగాస్టార్ ఎక్స్ వేదికగా వెల్లడించాడు.






# మీ అందరి ఆశీస్సులు మాకు కావాలి : కిరణ్ అబ్బవరం

టాలీవుడ్ యువ హీరో కిరణ్ అబ్బవరం, నటి రహస్య గోరక్‌లు పెళ్లి బంధంలోకి అడుగుపె ట్టారు. గత కొంత కాలంగా ఈ జంట ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. ఈ ఏడాది మార్చి నెలలో వీరి ఎంగేజ్‌మెంట్ గ్రాండ్‌గా జరిగింది. అయితే తెలుగు సంప్రదాయ ప్రకారం గురువా రం మూడుముళ్ల బంధంతో ఒక్కటయ్యారు. వీరి పెళ్లికి సంబంధించిన ఫొటోలను పోస్ట్ చేసిన కిరణ్ అబ్బవరం మీ అందరి ఆశీస్సులు మాకు కావాలి అంటూ రాసుకొచ్చాడు. ఇక అభిమా నులతో పాటు, సినీ ప్రియులు నూతన వధూవరులకు పెళ్లి శుభాకాంక్షలు? చెబుతున్నారు. ఇద్దరు కలకాలం పిల్లాపాపలతో చల్లగా ఉండాలని కోరుకుంటున్నారు.'రాజావారు రాణిగారు' సినిమాలో వీరిద్దరూ కలిసి నటించారు. ఇక తొలి సినిమాతోనే కిరణ్, రహస్య గోరక్ ప్రేమలో పడ్డారని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే మొదట్లో స్నేహితులుగా ఉన్నా.. వీరి స్నేహం ప్రేమగా మారింది.












Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written